నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
15 నవంబర్ 2025


# జూబ్లీహిల్స్ విజయవ కాంగ్రెస్ పార్టీ సంబరాలు



- మరికల్- మండల అధ్యక్షులు బెలగొంది వీరన్న
- మరికల్- పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్

**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ ,14 :** నారాయణ పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా మరికల్ మండల అధ్యక్షులు బెలగొంది వీరన్న, పట్టణ అధ్యక్షులు, హరీష్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు కాటెకొండ ఆంజనేయులు, ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించి అనంతరం ఇందిరా గాంధీ కూడలిలో విజేత సంబరాలు సందర్భంగా బాన సంచాలన కాల్చి స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు వెలగొంది వీరన్న, హరీష్ కుమార్లు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ విజయం చరిత్ర తిరగరాసారన్నారు. జూబ్లీ హిల్స్ ఓటర్లకు మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇంతటి విజయం అందించిన జూబ్లీహిల్స్ ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలు గుర్తించి కాంగ్రెస్ కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీలను ఒకటి ఒకటిగా నెరవేరుస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని తప్పుడు ప్రచారాలకు ప్రజలు తలవంచరని గుర్తు చేశారు. ఇది ప్రజల యొక్క తీర్పుని ఆయన అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలు జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బెలగొంది వీరన్న, పట్టణ అధ్యక్షులు, హరీష్ కుమార్, యూత్ అధ్యక్షులు కాటెకొండ ఆంజనేయులు, లంబాడి రాములు, నాగరాజు, రామకృష్ణారెడ్డి, పోలమోని రామకృష్ణ,రాఘవేందర్, పెంట మీది రాఘవేందర్, చెన్నయ్య, గోవర్ధన్, పెంట మీది సత్తన్న, జంగిడి రవి, మంగలి రఘు, మాజీ ఎంపిటిసి సీమ గోపాల్, సీమ కమల్, చింతలయ్య, గాజుల మహమ్మద్, బొంత మొగిలి, మంజూరు అహ్మద్, అల్లా బకాష్, రామ్ రెడ్డి, అంజిరెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి రైతులకు నేరుగా వడ్ల బస్తాలు ఇవ్వాలి

- అవకతకాలకు తావులేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ కు వినతి...

**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 14 :** రైతులకు సరిపడా సంచులు అందుబాటులో ఉంచాలని కల్లాల నుండి కొనుగోలు కేంద్రాల దగ్గరకు తీసుకురావడానికి రైతులకు ఖాళీ సంచులు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ ఏ ఓ శ్రీధర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు కల్లాల దగ్గరకు ఖాళీ సంచులు ఇచ్చుటకు నిరాకరించడం వల్ల రైతులకు అదనపు రవాణా చార్జీలు అవుతాయి కాబట్టి తమరు స్పందించి రైతుల కల్లాల దగ్గర నుండి కేంద్రాల వరకు తీసుకొచ్చేందుకు ఖాళీ సంచుల్ని రైతులకు ఇచ్చేటట్లు ఆదేశించాలని కోరారు. అదేవిధంగా గతంలో అనేక సందర్భాల్లో మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కుమ్మక్కై రైతుల యొక్క ధాన్యాన్ని తరుగు తాలు పేరుతో



అధిక కాటాలు వేసి రైతుల్ని నిలువున దోచుకున్నారని అన్నారు కేంద్రాలను అధికారులు పర్యవేక్షించి రైస్ మిల్లుల దగ్గర ఉన్నటువంటి కాటాలను సరిచూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు నర్సిహ్మా, దస్తప్ప, మల్లేష్, హన్మంతు, బింపూర్ హన్మంతు, నరహరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ కు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవు



- ర్యాగింగ్ వ్యతిరేక జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో : కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నేటిసాక్షి, నల్లగొండ :** జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ర్యాగింగ్ వ్యతిరేక, జిల్లా స్థాయి కమిటీ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఇటీవల ప్రభుత్వ వైద్య కళాశాలలో సంభవించిన ర్యాగింగ్ సంఘటనలపై చర్చించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించారు. ర్యాగింగ్ కు ఎవ్వరైనా పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ జె.సత్యనారాయణ, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు ప్రిన్సిపల్ ఆర్ రాధాకృష్ణ, సామాజిక కార్యకర్త సురేస్ గుప్తా, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటింటెంట్ అరుణకుమారి, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాల్లో.. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- నాణ్యమైన ధాన్యం తక్షణ కొనుగోలు
- రైస్ మిల్లులకు వెంటనే తరలింపుపై కలెక్టర్ ఆదేశాలు

**నేటి సాక్షి - మెట్ పల్లి ( రాధారపు నర్సయ్య ) :** మెట్పల్లి మండలంలోని ఆత్మనగర్, ఆత్మకూరు, జగ్గసాగర్, ఇక ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మకపేట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా నాణ్యత ప్రమాణాలు వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని, తేమ శాతం 17% చేరినపుడు ఆలస్యం లేకుండా రైతుల ధాన్యం సేకరణ జరగాల్సిందిగా ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించి నిల్వ సమస్యలు రాకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## చెల్లింపులు-సౌకర్యాలు

కొనుగోలు వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు 24-48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. టార్పాలిన్, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు వంటి పరికరాలు అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని, హమాలీల కొరత లేకుండా రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్ వేగంగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన మౌలిక వసతులు కేంద్రాల్లో తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.

## ఎంఎస్పీ-బోనస్ వివరాలు రైతులకు



## తెలియజేత

వరి ధరలను రైతులకు స్పష్టంగా తెలియజేస్తూ, గ్రేడ్ 'ఏ' రకానికి రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369, సన్నరకం వరికి క్వింటాకు రూ. 500 బోనస్ ప్రభుత్వం అందిస్తోందని కలెక్టర్ వివరించారు. అధికారులు తరచూ కేంద్రాలను సందర్శించి సెంటర్ నిర్వాహకులతో సమన్వయం కొనసాగిస్తూ కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డీఆర్డీవో రఘువరన్, ఎమ్మార్వోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ పరీక్షలు



**నేటి సాక్షి, ధర్మారం (నవంబర్ 14):** వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం సుమారు 50 మంది వాకర్స్కి ఉచిత డయాబెటిక్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో 8 మందికి షుగర్ ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం వారికి జీవనశైలి మార్పులు, ఆహార నియమాలు వంటి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇప్ప మల్లేష్, సెక్రటరీ భూత గడ్డ రవి, సభ్యులు లయన్ కడారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిల్డ్రన్స్ డే ఉత్సవాలు

## మరికల్ లో రిషి హై స్కూల్ సేవా కార్యక్రమం



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 14 :** మరికల్ మండల కేంద్రంలో చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని రిషి హై స్కూల్ విద్యార్థులు సంచార జాతుల పేద కుటుంబాల పిల్లలకు ఒక పూట లిభోజన వసతి అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మా విద్యార్థులు సేవ చేసే అవకాశాన్ని పొందినందుకు ఎంతో సంతోషంగా, ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. మనసుతో పంచుకున్న ప్రతి పని సమాజానికి వెలుగు చూపుతుందని పిల్లలు ఆ రోజున అర్థం చేసుకున్నారు. పేద పిల్లలతో కలిసి గడిపిన సమయం వారికి మరపురానందమైన అనుభూతిని కలిగించిందని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక సేవ భావన, సానుభూతి, పరస్పర ప్రేమ మరింత పెరిగింది. సేవలో పాల్గొన్న విద్యార్థులకు స్కూల్ మేనేజ్మెంట్ మరియు అధ్యాపకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# వైష్ణవి దేవి ఆలయంలో సౌందర్యలహరి పారాయణం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 14 :** పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో కార్తీక శుద్ధ దశమి సందర్భంగా శుక్రవారం రోజున అమ్మవారికి 108 కలశములతో అభిషేకము సౌందర్యలహరి ,ఖడ్గమాల రుద్రం, పారాయణం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సుధా స్వామి గురువుగారి శిష్యురాలైన శ్రీ శ్రీ మాంథత శంకర్ నారాయణ ధర్మపత్ని లక్ష్మీ సరస్వతి మేడం హైదరాబాద్ నుండి విచ్చేశారు .బెంగళూరు, తిరుపతి ,మదనపల్లి, వాయల్పాడు ,సిటిఎం, ధర్మవరం, రామ సముద్రము ,పలమనేరు, చిత్తూరు, కుప్పం ,చౌడేపల్లి, చుట్టుపక్కల గ్రామ ప్రజలు, సౌందర్యలహరి నేర్చుకున్న మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి ఇంత కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకరాలు శ్రావణి అమ్మవారిని అభిషేకం అనంతరం రంగురంగు పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు ఈ కార్యక్రమం చాలా దిగ్విజయంగా జరిగింది ఇంత కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాంథత శంకర్ నారాయణ ధర్మపత్ని లక్ష్మీ సరస్వతి మేడం విచ్చేశారు పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ గెలుపు పై కాంగ్రెస్ నేతల హర్షం



**నేటి సాక్షి గన్నేరువరం :** గన్నేరువరం మండల కేంద్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పై మండల కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి సీట్లు పంపిణీ చేయడం జరిగింది జూబ్లీహిల్స్ లో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిట్కురి అనంతరెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాతంగి అనిల్ రాపోలు అనిల్ పాకాల పరశురాం నేత జీవన్ మాజీ ఎంపిటిసి తిరుపతి శ్రీనివాస్ గౌడ్ ముసుకు తిరుపతిరెడ్డి కందల తిరుపతిరెడ్డి బాలయ్య నరసయ్య నందికొండ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగల గ్రంథాలయ వారోత్సవాలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 14 :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి తిరుమల జడ్పీహెచ్ఎస్ స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు పరిమళా విశ్రాంత ఉపాధ్యాయులు బి కృష్ణారెడ్డి రామసుబ్బయ్య లైబ్రేరియన్ సోమశేఖర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు

## చారాల ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 14 :** మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుక పూజా కార్యక్రమంతో ప్రారంభించారు పాఠశాల ఉపాధ్యాయులు మరియుప్రారంభించారు పిల్లలు అనేక రకాల ఉపన్యాసాలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోనే విద్యార్థిని విద్యార్థులు అందరికీ ఆటల పోటీలు నిర్వహించి. ఆటల పోటీలలో గెలుపొందిన 150 మంది విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి ఐదు వేల రూపాయలు విలువచేసే బహుమతులను( మెడల్స్) పిల్లలకు అందించారు తర్వాత పిల్లలకు చాక్లెట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు

# అపోలోలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, నవంబర్ 14: అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్) పాథాలజీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం అపోలో నాలెడ్జ్ సిటీ క్యాంపస్‌లోని ఏఐఎంఎస్ఆర్ క్లినిక్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. అంతర్జాతీయ పాథాలజీ వారోత్సవాలను పురస్కరించుకుని శిబిరాన్ని నిర్వహించగా, వైద్య విద్యార్థులు, నర్సింగ్, బిఎస్సి-ఎంఎల్‌టి, బిపిటి విభాగాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు. ఉదయం 9 గంటలనుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు శిబిరం కొనసాగింది. ఈ సమయంలో పెద్ద సంఖ్యలో రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం మనుషుల ప్రాణాలను కాపాడే అత్యంత విలువైన సేవ అని పాథాలజీ విభాగం హెచ్ఓడీ ప్రొఫెసర్ డాక్టర్ పి. విజయ్‌కుమార్ తెలిపారు. రక్తం అవసరమైనప్పుడు దొరక్క ప్రాణాలు కోల్పోయే ఘటనలు ఇటువంటి కార్యక్రమాల ద్వారా తగ్గుతాయని పేర్కొన్నారు. సమాజంలో రక్తదానంపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని, యువత ముందుకు వస్తుండటం హర్షణీయమని ఆయన అన్నారు. శిబిరానికి వచ్చిన రక్తదాత లందరికీ అపోలో వైద్య బృందం అవసరమైన రక్తపరీక్షలు నిర్వహించి, సురక్షిత ప్రమాణాలతో రక్త సేకరణ చేపట్టింది. ఆరోగ్యపరంగా వారు ఫిట్‌గా ఉన్నారో లేదో సిబ్బంది నిర్ధారించిన అనంతరం రక్తదానం చేయించారు. పాల్గొన్న రక్తదాతలకు ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాథాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్లు డాక్టర్ సీ. ఆర్. సిరాజున్నీసా బేగమ్, డాక్టర్ ఎస్. భావదీప్ కుమార్‌రెడ్డి, ఫ్యాకల్టీ సభ్యులు, వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన




- **పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన**

**నేటి సాక్షి,బుగ్గారం నక్క శంకరయ్య రిపోర్టర్ :** బుగ్గారం మండల కేంద్రంలో శుక్రవారం నాడు ఎస్సీ,ఎస్టీ దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. వివరాల్లోకెళ్తే బుగ్గారం మండల కేంద్రానికి చెందిన పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు మినీ ఫంక్షన్ హాల్ కొరకై మంత్రి అడ్లూరిని సంప్రదించగా అభివృద్ధిలో భాగంగా పోచమ్మ కమిటీ సభ్యులకు వారు అడిగిన 10 లక్షల కాకుండా అదనంగా 5 లక్షల రూపాయలు కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు. తదనంతరం రెవెన్యూ స్థలంలో ఉన్న భూమిని ఐకెపి సెంటర్ కొరకు రైతుల అవసరం దృష్ట్యా అందజేసి ఐకెపి సెంటర్ ను ప్రారంభించారు. తదనంతరం సిరికొండ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట రెవెన్యూ సిబ్బంది మరియు ఐకేపీ సిబ్బంది వ్యవసాయ అధికారులు ఎంపీడీవో సిబ్బంది జిపి స్పెషల్ ఆఫీసర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్ ఉపాధ్యక్షుడు నరస గౌడ్ యూత్ అధ్యక్షులు అంజిత్ కుమార్ రైతులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు పట్ల చందుర్తిలో సంబరాలు



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** హైదరాబాదులోని జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శుక్రవారం టపాసులు పేల్చి ఘనంగా సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా పాలన చూసి జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కొట్టారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలతో రానుల రోజుల్లో అన్ని ఎన్నికల్లో హస్తం పార్టీ కైవసం చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ నాయకుల ముసుకు ముకుంద రెడ్డి. గొట్టే ప్రభాకర్. సంతపురి బాలు, ఇందూరి మధు, దూది శ్రీనివాసరెడ్డి, గసకంటి ప్రభాకర్, గంట మల్లేశం, బాణాల రవీందర్ రెడ్డి, సంటి దాసు, అమరబండ సాయి, ధర్మపురి శ్రీనివాస్, చంటి ప్రసాద్,పులి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వినతి



- **ఎన్ హెచ్ ఎం కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు డిఎంహెచ్వోకు వినతి**
- **NHM ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 17న హైదరాబాద్లో మహాధర్నా విజయవంతం చేయండి**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జిల్లా కేంద్రంలోని ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు. జిల్లా కలెక్టర్కు, డిఎంహెచ్వోకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా AITUC నాయకులు వేన్న మహేష్ మాట్లాడుతూ NHM స్కీంలో దాదాపు 78 క్యాడర్లలో సుమారు 17,541 మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు పేద, మధ్య తరగతి చెందినవారు. ప్రతి నెలా 1వ తేదీన జీతం అందితే తప్ప వారి కుటుంబాలు నడవని పరిస్థితి ఏర్పడిందని ఉన్నారు. గత సెప్టెంబర్, అక్టోబర్-2025 (2 నెలల) జీతాలు అందకపోవటంతో కార్మికుల పరిస్థితి దయానీయంగా ఉన్నదని. కుటుంబ పోషణ కష్టంగా ఉన్నదని అన్నారు గతంలో అనేక సందర్భాలు జిల్లా స్థాయి అధికారులకు వినతులు ఇవ్వటం జరిగిందని. కాని నేటి వరకు కూడా జీతాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యలు పరిష్కరించని కారణంగా గతంలో ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసిన ఫలితము రానందున ఈ నెల 17 నవంబర్ తేదీన హైదరాబాద్, కోఠి NHM డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉదయం 11 గంటలకు మహాధర్నా చేపట్టామని ఎన్ హెచ్ ఎన్ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. వెంటనే ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు పిఆర్సి, ఏరియర్స్ అలాగే ఒకటో తేదీ న వేతనాలు చెల్లించాలని వేంటనే సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
15 నవంబర్ 2025



# అదనపు సౌకర్యాల కోసం రూ.98 కోట్ల మంజూరు

- **సాగరమాల రహదారుల నిర్మాణంలో అదనపు సౌకర్యాల కోసం రూ.98 కోట్ల మంజూరు - ఎంపీ గురుమూర్తి**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బా ):** చిల్లకూరు క్రాస్ రోడ్ నుంచి తుర్పుకనుపూర్ వరకు, అలాగే తుర్పుకనుపూర్ నుంచి పోర్ట్ సౌత్ గేట్ వరకు నిర్మిస్తున్న సాగర మాల రహదారుల నిర్మాణానికి అవసరమైన అదనపు రహదారి సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రహదారుల నిర్మాణం జరిగే ప్రాంతాలలోని సమస్యలని స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఆయనకి వివరించారు. ఎన్ హెచ్ -516 డబ్ల్యూ పై ప్యాకేజ్ II పరిధిలో 4-లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మాణానికి గతంలో ఆమోదం లభించింది. ఇందులో భాగంగా జాతీయ రహదారి-16 వద్ద 1.050 కిమీ పొడవులో 6-లైన్ల ఫ్లైఓవర్ మరియు దానికి సంబంధించిన అప్రోచ్ రోడ్లు కూడా నిర్మాణంలో ఉన్నాయి. ఈ మొత్తం పనులను హైబ్రిడ్ అన్యుయిటీ మోడ్‌లో చేపడుతున్నారు. ఇదిలా ఉండగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఉత్పన్నమైన సమస్యల పరిష్కారం కోసం, పలు అదనపు సౌకర్యాల కల్పన కోసం కోసం రూ.98.07 కోట్లు కేటాయిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీ గురమూర్తి తెలిపారు. ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాను కోరిన అదనపు సదుపాయాలను వెంటనే పరిగణలోకి తీసుకుని ఆమోదం ఇచ్చినందుకు ఎంపీ గురుమూర్తి గారు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.



# గల్ఫ్‌లో కామారెడ్డి వాసి సంగమేశ్వర్ ఆత్మహత్య

- **షార్జాలో జరిగిన విషాద ఘటన - స్వగ్రామానికి తరలింపుకు 'భారత్ సేవా సమితి' సహకారం**

**నేటి సాక్షి - కామారెడ్డి :**కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన మన్నె సంగమేశ్వర్ (39) గల్ఫ్ ఉపాధి కోసం ఏడాది నర కిందట షార్జాకు వెళ్లి కార్మికునిగా పనిచేస్తున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో దుబాయ్-షార్జాలో కష్టం మీద జీవనం సాగిస్తున్న సంగమేశ్వర్, పని చేసే చోటే ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఈ దుర్వార్తను 10-10-2025 నాడు ఆయన కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

## కంపెనీ-సంస్థల సహాయంతో మృతదేహం స్వగ్రామానికి

సంగమేశ్వర్ మృతదేహాన్ని పంపడంలో అతని స్నేహితులు మన్నె సాయిలు ముందుండగా, "భారత్ సేవా సమితి దుబాయ్"కు చెందిన బొమ్మ ప్రవీణ్ కంపెనీ వర్గాలతో మాట్లాడి అవసరమైన అధికార ధృవీకరణ పత్రాలు ఇంటి వద్ద నుంచి తెప్పించేలా చర్యలు తీసుకున్నారు. అన్ని ప్రక్రియలు పూర్తయ్యడంతో 11.11.2025 నాడు షార్జా నుండి హైదరాబాద్‌కు మృతదేహం రానున్నట్లు తెలిపారు.



## అంబులెన్స్ ఏర్పాటు -ప్రత్యేక చొరవ

మృతదేహాన్ని స్వగ్రామమైన అయిలాపూర్‌కు చేరవేయడంలో కంపెనీ తరఫున సహాయం లభించగా, "భారత్ సేవా సమితి" సభ్యులు చివరి ప్రయాణ ఏర్పాట్లలో కీలక పాత్ర పోషించారు. హైదరాబాద్ చేరుకున్న తర్వాత అయిలాపూర్ వరకూ తరలించేందుకు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు సమితి సభ్యుడు బొమ్మ ప్రవీణ్ తెలిపారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత




- **కార్తీకమాసంలో అమ్మవారి దర్శనం ఎంతో ప్రాశస్త్యం**
- **లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ప్రతి ఒక్కరు దేవాలయాలను సందర్శించి, భక్తిభావాన్నీ పెంపొందించుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని లలితమాత ఆలయ ఫౌండరి చైర్మన్ చెల్లం స్వరూప అన్నారు. కార్తీకమాసం చాలా విశిష్టమైనదని , ఈ మాసంలో అమ్మవారు, శివుడిని దర్శనం చేసుకుంటే మంచి జరుగుతుందన్నారు.లలితామాత ఆలయం,శ్రీ సూర్య ధన్వంతరి ఆలయాల్లో శుక్రవారం సుహాసినీలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని, మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం గావించారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో మహిళలు లలితా సహస్రణామ పారాయణం చేసి, శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేయగా చెల్లం స్వరూప మరకత శ్రీ చక్రానికి భక్తి శ్రద్ధాలతో కుంకుమ పూజ చేశారు.అనంతరం అన్నప్రసాధ వితరణ చేశారు.ఈ కార్యక్రమములో పొలాస ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, , మహేందర్, సత్తయ్య, డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, గంగాధర్,ఉటూరి కళ్యాణి, హరిత, ఉటూరి అర్చన,వోడ్నాల లత, శ్వేత, భీమేశ్వరి, యశోద, గంగమ్మ, గంగమ్మ, అర్చకులు శ్రీహరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల విజయం తో సంబురాలు



- **జూబ్లీహిల్స్ ఎన్నికల విజయం తో జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి నాయకత్వంలో సంబురాలు...**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :**హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడం పై హర్షం వ్యక్తం చేస్తూ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ నుండి స్థానిక తహసీల్ చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా తరలి వెళ్లారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు., ఉప ఎన్నికల్లో విజయంతో ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు.

# పారువెల్ల, యాస్వాడ గ్రామాలలో పొలంబాట



**నేటి సాక్షి గన్నేరువరం : (బుర్ర అంజయ్య గౌడ్ ):** మండలంలోని పారవెల్ల గ్రామంలో గ్రామంలో శుక్రవారం నాడు రైతు క్షేత్ర పాఠశాలలో భాగంగా రైతులకు రైతులకు సమగ్ర సస్యరక్షణ కిట్లు ( ఐ పి ఎం ) అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో గత కొన్ని వారాల నుండి క్షేత్రస్థాయిలో పత్తి పంట వేసినప్పటినుండి పంట చేతికొచ్చే వరకు పాటించవలసిన అన్ని సమస్య రక్షణ పద్ధతులను రైతులకు అవగాహన కల్పించామన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ హొూన్నప్ప గౌడ్ మండల మండల వ్యవసాయ అధికారి శ్రీమతి కిరణ్ మై వ్యవసాయ విస్తరణ అధికారి అనూష రెడ్డి గ్రామ పెద్దలు మరియు రైతులు ఈ పొలంబడి కార్యక్రమాన్ని అభినందించారు

# తురక గూడెం అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా చిల్డ్రన్ డే..



**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 14 :** కూసుమంచి మండలం తురకగూడెం గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మాజీ ప్రధాని నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.. అంగన్వాడీ టీచర్ ఉపేంద్రమ్మ మాట్లాడుతూ.. నెహ్రూకి చిన్న పిల్లలు అంటే ఎనలేని ప్రేమ అని , అందుకే ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటారని చిన్నారులకు తెలిపారు.. ఈ దేశ భవిష్యత్ చిన్న పిల్లలే , వారిని సరియైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,చిన్నారులు పాల్గొన్నారు..

# బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

## రసమయి బాలకిషన్



**నేటి సాక్షి, బెజ్జంకి :** బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన రైతు బండి ఐలయ్య ఇంటి ఆవరణలో ఆరబెట్టిన సుమారు 350 క్వింటాళ్ల పత్తి ఇటీవల ప్రమాదవశాత్తూ మంటల్లో కాలి బూడిదై భారీ నష్టం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక రైతు కుటుంబంపై ఇంత పెద్ద నష్టం పడటం బాధాకరమన్నారు. దగ్ధమైన పత్తి విలువ సుమారు 30 లక్షలు ఉంటుందని, ప్రభుత్వం వెంటనే అధికారులు వెళ్లి పంట నష్టాన్ని అంచనా వేసి రైతుకు ఆర్థిక సాయం తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యేతో పాటు భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, చింతకింది శ్రీనివాస్ గుప్తా, రావుల రామకృష్ణ రెడ్డి, ఎల శేఖర్ బాబు, ధీటి రాజు, బిగుల్ల మోహన్, కల్లూరి అజయ్ యాదవ్, లింగాల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
శనివారం
15 నవంబర్ 2025

## కేరళ (ఇ/మి) హైస్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు




**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలోని కేరళ హైస్కూల్ లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.భారత మొదటి నెహ్రూ జన్మదినం సందర్భంగా పాఠశాల కరస్పాండెంటీ మరియు ప్రిన్సిపాల్ శ్రీ మతి సెలెన్ బారి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులందరికీ చిత్రలేఖనం, పోస్టల్ మేకింగ్, కథలు చెప్పడం, పాటలు, నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలిచిన వారికి పాఠశాల కరస్పాండెంట్ M.A. బారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ M.A. బారి మాట్లాడారు. భారత దేశ మొదటి ప్రధాని నెహ్రూ జన్మదినం సందర్భంగా దేశమంతా ఈ బాలల దినోత్సవం జరుపుకుంటామన్నారు.బాలలదినోత్సవ వేడుకలు జరుపుకోవడం వెనుక గల కారణం గొప్పదనాన్ని పిల్లలకు రాబోయే తరానికి కాబోయె భావి భారత నిర్మాతలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ M.A.. బారీ, ప్రిన్సిపాంట్ శ్రీమతి సెలెన్బారో, ఛైర్మన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 న కోరుట్లలో జిల్లాస్థాయి గీతా జయంతి పోటీలు

- హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వాసవీ కల్యాణ భవన్‌లో నిర్వహణ
- విద్యార్థుల నుంచి యువత వరకు పాల్గొనే అవకాశం

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** తిరుమల తిరుపతి దేవస్థానం–హిందూ ధర్మ ప్రచార పరిషత్, జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా జిల్లా స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ & గీతా భావ విశ్లేషణ పోటీలు ఈ నెల 20న ఉదయం 9:30 గంటలకు కోరుట్ల పట్టణంలోని వాసవీ కల్యాణ భవనంలో ప్రారంభం కానున్నాయి. జిల్లాలోని ప్రభుత్వ–ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులు, విద్యార్థినీలు, యువత అందరికీ ఈ పోటీలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

### విభాగాలవారీగా అంశాలు-బహుమతులు

6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్నవారి కోసం 14వ అధ్యాయం – గుణత్రయ విభాగయోగము, 10వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉన్నవారి కోసం 16వ అధ్యాయం – దైవాసుర సంపద్విభాగయోగము, 18 నుండి 45 సంవత్సరాల వయస్సు ఉన్నవారి కోసం నిత్యజీవితంలో భగవద్గీత భావ విశ్లేషణ అంశాలపై పోటీలు జరగనున్నాయి. ప్రతి విభాగంలో 1వ బహుమతి రూ.1116, 2వ బహుమతి రూ.816, 3వ బహుమతి రూ.516 నగదు బహుమతులతో పాటు వె-ంమెంటోలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొత్తం బహుమతుల విలువ రూ.7,344 గా నిర్ణయించారు.

### ధ్యేయం: యువతలో సాత్వికత-ధార్మికాసక్తి

భగవద్గీత శ్లోకాల ద్వారా యువతలో సాత్విక గుణాలు, ధార్మిక విలువలు, పారంపర్య జ్ఞానం పెంపొందించడం ఈ పోటీల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థులను పాల్గొనడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని వారు కోరారు. రిజిస్ట్రేషన్ వివరాలకు మంచాల జగన్ (9885176157), రామిరెడ్డి కృష్ణమూర్తి (7396950725)లను సంప్రదించాలని తెలిపారు.

## కూసుమంచిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు..



**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 14 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ కూసుమంచి మండల కేంద్రంలో సంబరాలు చేసుకున్నారు.. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు క్యాంప్ కార్యాలయం నుండి కూసుమంచి సెంటర్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి సెంటర్లో బాణాసంచా కాల్చి జై కాంగ్రెస్ జై రేవంత్ రెడ్డి , జై పొంగులేటి అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అలాగే క్యాంపు కార్యాలయం దగ్గర కార్యకర్తలు డాన్సులు వేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి , మాదాసు ఉపేందర్ , జుకూరి గోపాల్ రావు , యడవల్లి రాంరెడ్డి , బజ్జూరి వెంకటరెడ్డి , కంచర్ల పవన్ రెడ్డి , సేత్రామ్ నాయక్ , లింగారెడ్డి , కొండ మహిపాల్ , బెల్లంకొండ కిరణ్ ,గుండా దామోదర్ రెడ్డి , బెల్లంకొండ వెంకన్న తదితర నాయకులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం

- సంబరాలు చేసుకున్న గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో నేడు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి మిఠాయి పంచి సంబరాలు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ మాజీ సర్పంచ్ లు రేవెళ్ల సత్యనారాయణ గౌడ్ చిర్ర గంగాధర్ ఈర్నాల రాజేశ్వరరావు రెవెళ్ల లింగయ్య మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి తిరుపతి గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి తిరుపతి అత్తెన శివయ్య కట్ట లక్ష్మణ్ రావు కొక్కుల జలంధర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షులు కాషా గంగాధర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురంశెట్టి గౌతమ్ రాజ్ ఉపాధ్యక్షులు ఓర్సు విజయ్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ మాజీ ఉపసర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్ నాయకులు ఆకుల సుమన్ గౌడ్ గడప రవి ఎల్లాల లింగారెడ్డి సట్ట ఎల్లయ్యా లక్ష్మణ్ బొల్లిశెట్టి నరేష్ గురిజాల బుచ్చిరెడ్డి తడగొండ విజయ్ దేవరకొండ శ్యామ్ తాడూరి సత్యనారాయణ కసారపు ప్రవీణ్ గౌడ్ చెవులమద్ది గంగాధర్ మజ్జు రవి గంగన్న ఓర్పుల రవి విక్రమ్ యూత్ కాంగ్రెస్ నాయకులు నల్ల విక్రమ్ రెడ్డి ప్రశాంత్ సుధీర్ ప్రవీణ్ నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్య అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం



- బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు
- శ్రీ భార్గవి హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు
- నేటి బాలలకు రేపటి మెట్టు చదువు
- శ్రీ భార్గవి హై స్కూల్ డైరెక్టర్ పేరాల వెంకట సురేష్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** విద్య అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని బాపట్ల జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు అన్నారు. నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా కర్లపాలెం మండలంలోని పాత నందయపాలెం శ్రీ భార్గవి హై స్కూల్ విద్యానికేతన్ లో బాలల దినోత్సవం వేడుకలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల రవాణా శాఖ అధికారి రంగారావు పాల్గొన్నారు. ముందుగా హై స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఆటలతో ఆటల పాటులతోపాటు సంస్కృతి గీతాలు కూడా విద్యార్థులకు నిర్వహించారు .ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అంత చేయడం జరిగింది. తదుపరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు క్రీడాలను కూడా ఉండడం చాలా సంతోష దాయకమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలతో దృఢంగా విశ్వసిస్తున్నానని, ఇది మనకు శక్తినిస్తుందని, మన ఆలోచనలను ఆకృతి చేస్తుందని, ఉజ్వల భవిష్యత్తును సృష్టించడానికి, ప్రపంచాన్ని మార్చడానికి సాధనాలతో మనల్ని సిద్ధం చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదినారాయణ, శిమన్నారాయణ , శ్రీ భార్గవి హై స్కూల్ డైరెక్టర్ పేరాల వెంకట సురేష్,లక్ష్మి, పరమానంద కుమార్ ,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వార్షిక తనిఖీలు



**నేటి సాక్షి - మెట్ పల్లి ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం మెట్‌పల్లి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన డీఎస్పీ కార్యాలయానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ బుక్స్, క్రైమ్ రికార్డులు, వివిధ రిజిస్టర్లు, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్లను సమీక్షించారు.ఎస్పీ మాట్లాడుతూ, సబ్ డివిజన్ పరిధిలో నమోదయ్యే గ్రేవ్ కేసులు, ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చాలా కీలకమని సూచించారు. SOP ప్రకారం దర్యాప్తు జరగాల్సిన అవసరాన్ని ఆయన ప్రత్యేకంగా గుర్తుచేశారు. కార్యాలయంలో 5S ఇంప్లిమెంటేషన్‌ను పరిశీలించిన ఎస్పీ, అన్ని ఫైళ్లను శ్రేణీబద్ధంగా, సక్రమ పద్ధతిలో నిర్వహిం చాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు సీఐలు, ఎస్సైలు తగిన చర్యలు చేపట్టాలని డీఎస్పీ రాములు గారికి ఆదేశిం చారు. అదేవిధంగా..రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలను నిశితంగా పరిశీలించాలన్నారు.గంజాయి రవాణా, విక్రయంపై నిరంతర నిఘా పెట్టాలని,తరచుగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి గంజాయి సమస్యను సమూలంగా నిర్మూలించాలని సూచించారు.కమ్యూనిటీ పోలిసింగ్ ప్రాధాన్యాన్ని వివరించిన ఎస్పీ, స్టేషన్ పరిధిలో ప్రజలకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమం లో మెట్‌పల్లి డీఎస్పీ రాములు, DCRB ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐలు అనిల్ కుమార్, సురేష్ బాబు, ఎస్సైలు కిరణ్‌కుమార్, అనిల్, రాజు, చిరంజీవి, శ్రీధర్ రెడ్డి, నవీన్, రామచంద్రం సహా పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు రైతులకు వరం



### సిరికొండలో రైతులకు అవగాహన సదస్సు

**నేటి సాక్షి - కథలాపూర్ ( రాధారపు నర్సయ్య ) :** కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో జిల్లా ఉద్యాన శాఖ మరియు సిరికొండ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు వివరాలు అందించారు.

### రైతులకు పెద్ద లాభాలు ప్రభుత్వం నుంచి భారీ సబ్సిడీలు

ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంట రైతులకు అత్యంత లాభదాయకమని, ప్రభుత్వం పెద్దఎత్తున సబ్సిడీలు అందిస్తున్నదని తెలిపారు.ఒక్క ఆయిల్ పామ్ మొక్క ధర ₹213 కాగా, సబ్సిడీ తర్వాత రైతులు కేవలం ₹20 మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. అదేవిధంగా పంట పెట్టిన రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరాకు ₹4,200 చొప్పున నాలుగు సంవత్సరాలపాటు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### పంటకు ప్రమాదాలు తక్కువ అంతర పంటల లాభం ఎక్కువ

శ్యామ్ ప్రసాద్ ఇంకా మాట్లాడుతూ..ఆయిల్ పామ్ పంటకు చీడపీడల సమస్యలు చాలా తక్కువగా ఉంటాయన్నారు.వడగండ్ల వానకు ఎలాంటి నష్టం ఉండదన్నారు. కోతుల సమస్య కూడా ఈ పంటలో ఉండదని వివరించారు.ఆయిల్ పామ్ తోటల్లో కోకో, వక్క వంటి అంతర పంటలను వేసుకోవడం ద్వారా రైతులు ఒకే భూమిలో ద్విగుణీకృత ఆదాయం పొందవచ్చని సూచించారు.

### రైతులు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలి

సాంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగును చేపడితే రైతులకు అధిక లాభాలు ఉంటాయని పేర్కొంటూ, ఉద్యాన శాఖ వద్ద రైతులు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా అధికారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్, తహసీల్దార్ వినోద్, లోహియా మేనేజర్ విజయ్ భరత్, సీనియర్ ఇన్స్పెక్టర్ నిజామోద్దీన్, HEO అన్వేష్, Signet DCO దేవేందర్, PACS CEO రాంప్రసాద్, PACS వైస్ ఛైర్మన్ నరేష్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
15 నవంబర్ 2025


# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి

## చందోలు ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (చందోలు) :** హెల్మెట్ వినియోగంతో ప్రమాదాల నుంచి రక్షణ లభిస్తుందని హెల్మెట్ తలకు భారం కాదని రక్షణ ఇస్తుందని చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ అన్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉ మామహేశ్వర్ ఆదేశాల మేరకు చందోలు హైవేలో శు క్రవారం వాహన చందులు ఎస్ఐ శివకుమార్ తనిఖీలు నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపి ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనానులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనానికి సంబంధించిన వాహన పత్రాలు వెంట ఉండాలని సూచించారు. అలాగే మద్యం సేవించే వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం ద్వారా ప్రమాదలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులు ఎవరు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు అభ్యర్థించారు. రోడ్డు ప్రమాదంలో ఎవరు ప్రాణాపాయం చెందకూడదనే సంకల్పంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని యువత మానసిక ఆరోగ్యం, మత్తు దుర్వినియోగం ప్రభావాలు, రోడ్ సేఫ్టీ, యువతలో చైతన్యం వంటి ముఖ్య అంశాలపై చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ ప్రసంగించారు. యువత తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. రోడ్లపై జాగ్రత్తగా నడుచుకోవడం, హెల్మెట్ సీటుబెల్ట్ వినియోగం వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలనీ, ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని ఆయన అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి





- అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థల)

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** శుక్రవారం రోజున జిల్లా కలెక్టరేట్ ఆడిటరియంలో జిల్లాలోని నియోజకవర్గం ప్రత్యేక అధికారులు, మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులు, ఏఈ లు, డి ఈ లు మరియు క్లస్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పెంచాలని అధికారులకు ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి 100% సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల కొరకై ఉచితంగా ఇసుక లభిస్తుందని జగిత్యాల ప్రాంతంలో కొత్తగా ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని లబ్ధిదారులకు తెలియజేయాలనీ కోరారు. ఇటుక, కంకర బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉ న్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్. ఇచ్చిన గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం పెంచే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉ ండాలని లబ్ధిదారులకు ఇట్టి విషయాన్ని తెలియజేయాలని మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీ లు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు రాని లబ్ధిదారుల స్థానంలో అర్హులైన కొత్తవారిని ఎంపిక చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక పరమైన సమస్యలుంటే సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఎటువంటి అవంతరాలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ మధుమేహ దినోత్సవం

- మధుమేహంపై అవగాహన, నివారణ, నియంత్రణ కోసం చర్యలు
- జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ






**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** మధుమేహంపై అవగాహన, నివారణ, నియంత్రణ కోసం చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ అన్నారు. బాపట్ల నవంబర్ 14న నిర్వహించే ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా వైశ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ సూచన మేరకు శు క్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణలో మధుమేహం వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు, స్క్రీనింగ్ క్యాంప్ ను నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ ప్రజలలో మారుతున్న జీవనశైలి కారణంగా మధుమేహం ఇప్పుడు అన్ని వయస్సుల వారిని, ముఖ్యంగా యువతను ఎక్కువగా ప్రభావితం చేస్తోంది అని తెలియజేశారు. భారతదేశంలో మధుమేహ బాధితుల సంఖ్య 10.1 కోట్లకు చేరింది కాబట్టి ప్రజలందరూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకుంటే ముఖ్యంగా సరైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బరువును నియంత్రించడం ద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు అని అన్నారు..

# తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం



- ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిన కొలలపూడి నేతలు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** మార్టూరు మండలం కొలలపూడి గ్రామానికి చెందిన వైసీపీ కీలక నేతలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరే విధంగా కొలలపూడికి చెందిన 10 కుటుంబాలు కండువా కప్పుకుని టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవకు, గ్రామాభివృద్ధికి టిడిపి ప్రభుత్వమే విశ్వస నీయ వేదిక అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై నమ్మకంతో పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, గ్రామాభివృద్ధికి సమష్టిగా పనిచేస్తామని నూతనంగా చేరిన నాయకులు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో వైసిపి కీలక నేతలు తాత శ్రీనివాసరావు ,తాళ్లూరి సాంబశివరావు, తాత సాంబశివరావు ,కుంచపు నరేష్ ,కుంచపు వీరాం జనేయులు కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, పిఏసిఎస్ అధ్యక్షులు తాటి నాగార్జున, సర్పంచ్ సతీష్, సీనియర్ నాయకులు కందిమల్ల కొండలు తదితరులు ఉన్నారు.

# అభ్యాస్ ప్రైమరీ పాఠశాల్లో ఘనంగా బాలల దినోత్సవం



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని అభ్యాస్ ప్రైమరీ పాఠశాల్లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి, డైరెక్టర్ పుష్పలత లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంగాల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా నిర్వహిస్తారని తెలియజేశారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ నాయకుల వేషాలతో ఆపట్టుకున్నారు. క్విజ్ వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్ హిన్ మరియు ఉ పాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఓటర్లు చరిత్రాత్మక తీర్పు

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 14:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉ ప ఎన్నికలో ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య,అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . హైదరాబాద్ సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలు మద్దతు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించడం ద్వారా,తమ ప్రాంతంలో మెరుగైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను ఆశించవచ్చని మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, పేర్కొన్నారు. నవీన్ యాదవ్ నాయకత్వంలో నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుతుందని, ప్రజల అవసరాలు తీరుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనమని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు

# అభివృద్ధి, సంక్షేమాలకు ఆశీర్వచనం

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ అద్భుత విజయం

## మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 14:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో..నడికుడ శివ మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ గెలుపుతో భారత రాష్ట్ర సమితి ఖేల్ ఖతం దుకాణం బంద్ అని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ అన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల శివ హర్షం ప్రకటించారు. నోరు పారేసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు ముందుగానే కాంగ్రెస్ పార్టీ వైపు శుభ పరిణామ సంకేతాలు పంపించారని అయినా ఇది అర్థం చేసుకోలేని ప్రతిపక్ష నాయకులు నూటికి ఎంత వస్తే అంత మాట్లాడాలని చివరికి అభివృద్ధి సంక్షేమమే గెలిచిందని రేవంత్ రెడ్డి వ్యూహం మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ కృషి కార్యకర్త పట్టుదల కలిసి జూబ్లీహిల్స్ విజయం సాధించిందని ఇది సమిష్టి విజయం అని ఈ విజయంలో పాలుపంచుకున్న ప్రతి కార్యకర్తకు ప్రభుత్వానికి అందరికీ నడికుడ శివ కృతజ్ఞతలు తెలిపారు..

# రాష్ట్ర సమాచార శాఖ ప్రధాన కమిషనర్ను కలిసిన పేట ఎస్పీ



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 14 :** పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ శుక్రవారం సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ శ్రీ జి. చంద్రశేఖర్ రెడ్డి గారిని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం అమలు, పారదర్శకత, ప్రజా సేవల్లో జవాబుదారీతనం వంటి అంశాలపై పరస్పరం చర్చలు జరిపారు. ప్రజలకు న్యాయసమ్మతమైన, వేగవంతమైన సమాచారం అందుబాటు కోసం పోలీసు వ్యవస్థ మరియు ఆర్ టి ఐ కమిషన్ మధ్య సమన్వయం మరింత బలపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులు అభిప్రాయపడ్డారు. జిల్లా పోలీసు శాఖ ప్రజాసేవలో పారదర్శకతకు కట్టుబడి పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# గంజాయి కేసులో ముగ్గురికి 7 ఏళ్ల జైలు

- ఒక్కొక్కరికి 10,000 జరిమానా
- కఠిన తీర్పు వెలువరించిన 1st అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి శ్రీ నారాయణ
- మత్తు పదార్థాలు వాడితే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి పెంపకం, సరఫరా మరియు విక్రయానికి పాల్పడిన ముగ్గురు నిందితులకు 1%ర్% అదనపు జిల్లా %డ% సెషన్స్ జడ్జి నారాయణ ఏడేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి ₹10,000 జరిమానా విధించారు. నిందితులపై పోలీసులు దృఢమైన విచారణ జరిపి కోర్టులో పటిష్టమైన ఆధారాలను సమర్పించడంతో శిక్ష విధింపుకు దారి తీసింది.

**కేసు నేపథ్యం బస్టాండ్ వద్ద అనుమానితుల పట్టివేత**

2024 సెప్టెంబర్ 28న మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో పోలీసులు పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. సాయంత్రం 4:30 గంటల సమయంలో న్యూ బస్టాండ్ సమీపంలోని బాంబే షాపింగ్ మాల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని గమనించారు. పోలీసులను చూడగానే అతడు పారిపోవడానికి ప్రయత్నించడంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న తెల్లని సంచిని పరిశీలించగా గంజాయి బయటపడింది. తహసీల్దార్ మరియు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించగా అతను తన పేరును కిన్నరి ఏ మేకల రాజు (29), చిలుకవాడ అని చెప్పాడు. అతను తన స్నేహితుడు ఆర్ముల్ల సాయి కుమార్ (22), జగిత్యాల టౌన్‌తో కలిసి ఊట్నూర్ ప్రాంతానికి వెళ్లి మడవి చందు (22), ఆసిఫాబాద్ వద్ద 250 గ్రాముల గంజాయి కొనుగోలు చేసినట్టు విచారణలో వెల్లడించాడు.

**కోర్టు తీర్పు ఏడేళ్ల జైలు, పది వేల జరిమానా**

నిందితుల ఒప్పుకోలు, పోలీసుల సేకరించిన పటిష్టమైన ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన న్యాయమూర్తి నారాయణ ముగ్గురికీ ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికీ ₹10,000 జరిమానా విధించారు. ఈ కేసు దిశగా న్యాయపరమైన పోరాటంలో శ్రమించిన అప్పటి జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కిషోర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. మల్లేశం గౌడ్, CMS ఎస్సై శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్, మహేందర్, %జమీ% కానిస్టేబుల్ రాజు నాయక్, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

**మత్తు పదార్థాలు వాడితే కఠిన చర్యలు**

ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ.. గంజాయి వంటి మత్తు పదార్థాలు సమాజానికి హానికరం. వీటి పెంపకం, సరఫరా, విక్రయంపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ఇటువంటి అక్రమ కార్యకలాపాల్లో పడితే ఎవరూ శిక్షనుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. యువత వ్యసనాలకు, అక్రమ వ్యాపారాలకు దూరంగా ఉండి చట్టాన్ని గౌరవించి మంచిసమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని సూచించారు.

# సంపూర్ణ పారదర్శకత దిశగా సహకార సంఘాలు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్,(పూరెల్ల బాపు) :** జగిత్యాల జిల్లా సహకార సంఘాలు సంపూర్ణ పారదర్శకత దిశ గా అభివృద్ధి చేస్తున్నామని జిల్లా సహకార అధికారి సి హెచ్ . మనోజ్ కుమార్ పేర్కొన్నారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఆయన శుక్రవారం నాడు గొల్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పాక్స్ లను పూర్తిగా కంప్యూటరైజ్ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. భవిష్యత్ లో సహకార రంగాన్ని పూర్తి స్థాయి పారదర్శకత రంగం దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లాలో ప్రస్తుతమున్నా 51 పీ.ఏ.సీ.ఎస్ లకు అదనంగా కొత్త సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ ఆర్గనైజేషన్ ల కింద జిల్లాలో 16 సహకార సంఘాలను అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు నాగ సంకీర్త్, మహేష్, శ్రీనివాస్, పాక్స్ సిబ్బంది రామ్ సుధాకర్ రావు, మధుకర్, పవన్, శైలజ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో బిజెపి కూటమి చరిత్రలో ఘన విజయం



**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 14 :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కూటమి సాధించడంతో కూసుమంచి మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు విజయోత్సవాలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు హాజరై స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి టపాకాయలు పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. బిహార్‌లో బిజెపి కూటమి సాధించిన స్పష్టమైన మెజారిటీ దేశ ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, మంచి పాలనకు, అభివృద్ధికి ఇచ్చిన బలమైన విశ్వాసం అన్నారు. ఇది ప్రజాస్వామ్య విజయోత్సవం. దేశం కోరుకునే స్థిరత్వం, సుస్థిర అభివృద్ధి, శాంతి,భద్రతా పరిరక్షణ దిశలో బిజెపి కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ప్రజలు మరోసారి స్పష్టంగా తెలిపారు .అలాగే ఈ విజయోత్సవాలు కేవలం బిహార్ ప్రజల తీర్పు మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా బిజెపి కూటమి పట్ల పెరుగుతున్న ప్రజా మద్దతుకు నిదర్శనమని అన్నారు. పార్టీ కార్యకర్తల అంకితభావం, కృషి, నిబద్ధతను అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్, కూసుమంచి మండల ఉపాధ్యక్షుడు పొన్నం ఉపేందర్ నాయుడు , స్టేట్ కౌన్సిల్ మెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ నాయక్, సోమనపల్లి వెంకన్న, మంద చంద్రశేఖర్ గౌడ్, చెరుకుపల్లి గోవర్ధన్, జట్టు శీను, కీర్తి ప్రభాకర్, లింగంపల్లి కృష్ణ, కోడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆరు సంక్షేమ పథకాలే విజయానికి కారణం



- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయం: మహేశ్వరంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు
- ఆరు సంక్షేమ పథకాలే విజయానికి కారణం: దేప భాస్కర్ రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 14:** జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సాధించిన అఖండ విజయం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుక్కుగూడ కిచ్చన్న కార్యాలయం వద్ద సంబరాలు అంబరాన్ని అంటాయి. కార్యకర్తలు, నాయకులు తో కలిసి పెద్ద ఎత్తున టపాసులు (బాణసంచా) పేల్చి, మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.ఘన విజయానికి ఏకైక కారణం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు (ఎల్ఓపీ) రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు అని ఆయన స్పష్టం చేశారు. ఈ పథకాలపై ప్రజలకు ఉన్న విశ్వాసమే కాంగ్రెస్‌కు పట్టం కట్టిందని అన్నారు. పథకాలపై ప్రజలకు ఉన్న విశ్వాసమే కాంగ్రెస్‌కు పట్టం కట్టిందని అన్నారు. కుట్రలు తిప్పికొట్టిన ప్రజాతీర్పు: ( బిఆర్ఎస్ ) మరియు బీజేపీ పార్టీలు కలిసి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, ఓటర్లు వాటిని తిప్పికొట్టారని, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. అభివృద్ధికి పట్టం: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసే ఓటర్లు, కాంగ్రెస్ పార్టీని ఆదరించి, విజయాన్ని కట్టబెట్టారని దేప భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం ఖాయం: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ శకం కొనసాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పంచాయతీ లోని పారిశుద్ధ్య కార్మికులు 10 మందికి నూతన దుస్తులను ఫౌండేషన్ ప్రెసిడెంట్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అందజేశారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ వలి ఆర్మీ రిటైర్డ్, టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, షేక్ ఇబ్రహీం, షేక్ బాష, ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండ చైతన్య పాఠశాలలో స్వయం పరిపాలన




**నేటి సాక్షి,నారాయణపేట నవంబర్ 14 :** నారాయణపేట జిల్లా కోటకొండ గ్రామంలోని చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవం మరియు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ప్రభాకర్ తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ కోటకొండ జిహెచ్ఎం సునీత విద్యార్థులకు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని క్రమశిక్షణ పట్టుదలతో చదివి మీరు కలలుగన్న జీవితాన్ని సహకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ యాదగిరి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం లో ప్రిన్సిపల్ గా కావ్య శ్రీ, కలెక్టర్ గా జువేరియా, డిఇఓ గా ముభాసిర్, తోపాటు 40 మంది విద్యార్థులు వివిధ పాత్రల్లో స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్నారు.

## జగిత్యాల లో 58 వ గ్రంథాలయ వారోత్సవాలు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) :** శుక్రవారం నవంబర్ 14న 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి.రాజ గౌడ్ మరియు పర్సన్ ఇంచార్జ్ జిల్లా గ్రంథాలయ సంస్థగారు జ్యోతిని ప్రజ్వలన చేసి వారోత్సవములను ప్రారంభం చేసినారు.ఇట్టి కార్యక్రమానికి స్థానిక వయోజన విద్య ఎస్.ఓ.శ్రీనివాస్ తో పాటు శ్రీమతి జమున మేడం, తరంగిణి మేడం అనిత మేడం,సరోజిని మేడం,చందన మేడం వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గ్రంథాలయ పుస్తక పఠనంపై అవగాహన చేసి న్యాయ నిర్ణేతలు వ్యవహరించినారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక పాఠకులు వివిధ పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు శ్రీమతి శకుంతల ,శ్రీ మోహన్ రెడ్డి,,జె వసంత్, శ్రీమతి బి.కవిత, కే కవిత,ఏ.స్వరూప, అనిల్ కుమార్ లో,రాజు, స్వామి, కృష్ణ,విజయ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండ లో మహిళ ఆకస్మిక మృతి



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 14 :** సెప్టిక్ క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో పనిచేస్తున్న మహిళ ఆకస్మిక మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది నెమ్మనిపల్లి మండలం బండ్ల పైకి చెందిన గంగమ్మ(45) అమ్మవారి ఆలయంలో గత 20 సంవత్సరాలుగా ప్రక్షాళన( స్వీపర్ ) గా పనిచేస్తుంది గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను తిరుపతి ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతున్న గంగమ్మ మృతి చెందింది ఆమె మృతి పట్ల బోయకొండ ఆలయ అధికార అర్చక సిబ్బంది సానుభూతి వ్యక్తం చేశారు తక్షణ మట్టి ఖర్చులకు గాను దేవస్థానం తరుపున రూ 10,000 అందించారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
15 నవంబర్ 2025


# స్లేట్ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్లేట్ హై స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నవంబర్ 14 మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ కు పిల్లలంటే అమితప్రేమ చూపిస్తారు.ఆయనకు గుర్తుగా నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని నవంబర్ 14 నాడు బాలల దినోత్సవంగా జరుపుతున్నారు.బాల, బాలికలు ఉపాధ్యాయ వేశాధారణలతో పాఠశాలలో తరగతులను నిర్వహించారు.ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న మాట్లాడుతూ బాలల దినోత్సవం గురించి వివరిస్తూ సమాజంలో విద్యార్థుల యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి డైరెక్టర్లు తిరుపతిరెడ్డి రాజ్యలక్ష్మి ప్రిన్సిపాల్ స్వప్న,ఇంచార్జి మల్లిఖార్జున్ ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భిణీ లకు భరోసా -102 అమ్మ ఒడి వాహనాలు




- 102 -అమ్మ ఒడి వాహనాలు జిల్లా ప్రజలు వినియోగించుకోవాలి సూపర్వైజర్ రాఘవేంద్ర
- 102 అమ్మ వడి సిబ్బంది సేవలు బాగున్నాయి- డిఎం అండ్ హెచ్ ఓ జయ చంద్రమోహన్

**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 14 :** నారాయణపేట జిల్లాలోని వివిధ మండలాలలో 102 అమ్మఒడి, 8( మక్తల్-2, మద్దూర్-1, నారాయణపేట -2,మరికల్-1, ధన్వాడ -1, కోస్గి -1)వాహనాలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి గర్భిణీ గర్భం దాల్చిన అప్పటి నుంచి డెలివరీ అయ్యేంతవరకు, వారిని దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రక్త పరీక్షల కోసం లేదా స్కానింగ్ ల కోసం, మరియు చిన్న పిల్లలకు వ్యాక్సిన్ కోసం, ప్రభుత్వ హాస్పిటల్ లో సిజరిన్లు అయిన తర్వాత వారి యొక్క కుట్లు కూడా 102 నెంబర్ కి కాల్ చేస్తే వారే వచ్చి మీ ఇంటి దగ్గర నుంచి మిమ్మల్ని ఆ వాహనంలో జాగ్రత్త దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తారు అక్కడ అక్కడ డాక్టర్లు పరీక్షించిన తర్వాత,పరీక్షల నిమిత్తం మళ్లీ వారినే ఉచితంగా హాస్పిటల్ నుంచి వారి స్వగ్రామానికి ఉచితంగా తరలిస్తున్నారు, గర్భిణీ స్త్రీలకు 102 అమ్మఒడి వాహనాలు వారికి ఎంతగానోఉపయోగపడుతున్నా ప్రజలు ప్రభుత్వానికి మరియు జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు,

# జూబ్లీహిల్స్ ఎన్నికలో నవీన్ యాదవ్ ఘన విజయం



- మానాలలో సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..
- సంక్షేమ పథకాలతోనే కాంగ్రెస్ పార్టీ విజయం..
- మండల అధ్యక్షుడు తూం జలపతి...

**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తూం జలపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తూం జలపతి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని, అందువల్లే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఈ స్థాయి గెలుపు సాధ్యం అయిందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు నిదర్శనమని, కాంగ్రెస్ పరిపాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే ఈ విజయానికి కారణమని వివరించారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగ నియామకాలు వంటి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగం కోసం తీసుకున్న నిర్ణయాలు కూడా సత్ఫలితాల నిస్తున్నాయని, ప్రజలు తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి, జక్కు మోహన్, దాసరి అశోక్, బుర్ర నారాయణ గౌడ్, జక్కుల లక్ష్మీ నర్సయ్య, బుర్ర తిరుపతి గౌడ్, లకవత్ బాలు, క్యాతం పెద్ద గంగాధర్, తుమ్ శ్రీనివాస్, తూం తిరుపతి,పాల గణేష్, సంతోష్, బొర్రగల్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.


# భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ నేతలు

- ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై...ఘనంగా సంబురాలు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో ఘన విజయం నేపథ్యంలో, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించి, ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయోత్సవ వేడుకలు జరుపుకుని, రాజీవ్ భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి రాజీవ్ రాజీవ్ గాంధీ చౌరస్తాలో బాణాసంచాలు కాల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరినై కాబట్టే, ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని తెలియజేశారు. గత ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పొదిల శ్రీనివాస్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు నాగు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బసవయ్య గౌడ్, సలీం ఆరిఫ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, బెజ్జం సాయి, ఉబ్బ పెల్లి కాశయ్య రమేష్ నాయక్, బూడిద సైదులు, సిద్దు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ కౌన్సిలర్లు, వార్డ్ ఇంఛార్జీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు , మహిళా నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి మృతి



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండలం రంగదాముని పల్లి గ్రామంలో ఉరివేసుకొని వ్యక్తి మృతి రంగదామునిపల్లి గ్రామానికి చెందిన ఈర్తి హనుమంతు అనునతడు గత కొన్ని సంవత్సరాల నుంచి ఆరోగ్యం బాగా లేనందున మరియు మానసిక పరిస్థితి బాగాలేక రంగదాంపల్లి గ్రామ శివారులో గల మామిడి చెట్టుకు ఉరివేసుకొని మ-రణించినాడని మృతుని భార్య ఈర్తి మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి హెడ్ కానిస్టేబుల్ వెంకటేశం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమైనది.

# ఇది ప్రజల తీర్పు- సమత ప్రకాష్

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 14:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ మాట్లాడుతూ. జూబ్లీహిల్స్ గెలుపుతో భారత రాష్ట్ర సమితి ఖేల్ ఖతం దుకాణం బంద్ అని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్, అన్నారు.జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల ఆమె హర్షం ప్రకటించారు. నోరు పారేసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు ముందుగానే కాంగ్రెస్ పార్టీ వైపు శుభ పరిణామ సంకేతాలు పంపించారని అయినా ఇది అర్థం చేసుకోలేని ప్రతిపక్ష నాయకులు నూటికి ఎంత వస్తే అంత మాట్లాడాలని చివరికి అభివృద్ధి సంక్షేమమే గెలిచిందని రేవంత్ రెడ్డి వ్యూహం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి కార్యకర్త పట్టుదల కలిసి జూబ్లీహిల్స్ విజయం సాధించిందని ఇది సమిష్టి విజయం అని ఈ విజయంలో పాలుపంచుకున్న ప్రతి కార్యకర్తకు ప్రభుత్వానికి అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు..

# పూర్వ విద్యార్థి దాతృత్వం లక్ష రూపాయల షెడ్డు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 14 :** నిర్మాణంమండలంలోని శెట్టిపేట పంచాయతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేకల చిన్నేపల్లి పూర్వ విద్యార్థి, కొత్తపల్లి సదాశివ రెడ్డి పాఠశాలలో 2008 సంవత్సరంలో చదివి, సాఫ్ట్వేర్ గా పని చేస్తున్నాడు చదివిన పాఠశాలకు ఏదో ఒకటి చేయించాలనే మంచి ఉద్దేశంతో విద్యార్థుల సౌకర్యార్థం దాదాపు లక్ష రూపాయల వ్యయంతో సైకిల్ స్టాండ్ షెడ్ ను నిర్మించి బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతిగా అందించాడు ఈ సందర్భంగా సదాశివ రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తరఫున ఘనంగా సత్కరించి ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ దాత నారాయణ రాజు ఉపాధ్యాయులు లింగమూర్తి, గోవింద్ రామకృష్ణ, విజయశ్రీ, మోహన్, నాగ మునికృష్ణ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయంపై బెజ్జంకి కాంగ్రెస్ సంబరాలు



**నేటి సాక్షి, బెజ్జంకి :**జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై భారీ మెజారిటీతో గెలుపొందిన నేపథ్యంలో బెజ్జంకి మండల కాంగ్రెస్ కార్యకర్తలు అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ విజయంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్పై ప్రజల నమ్మకం మరింత బలపడిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో ఘన విజయాలు సాధించగలదనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ అక్కరవేణి పోచయ్య, మాజీ సర్పంచ్ రావుల నరసయ్య, టెంపుల్ చైర్మన్ జెల్లా ప్రభాకర్ యాదవ్, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, చానకొండ శరత్, లింగాల శ్రీనివాస్, బొనగం రమేష్ గౌడ్, జేరిపోతుల మధు, పర్సా సంతోష్, బండి వేణు, మచ్చ కుమార్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16
శనివారం
15 నవంబర్ 2025

# బెజ్జంకి మండలంలో అక్రమ ఇసుక రవాణాపై చర్యలు


**ముగ్గురిపై సంవత్సరం బైండోవర్**



**నేటి సాక్షి, బెజ్జంకి :** మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు చర్యలు మరింత కఠినతరం చేశారు. తాజాగా తోటపల్లి గ్రామానికి చెందిన మడ్డి సందీప్, నాంపల్లి మహేష్, కొన్నే అనిల్‌లు అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించిన బెజ్జంకి పోలీసులు, వారిని తహశీల్దార్ ఎదుట సంవత్సరం పాటు అక్రమ ఇసుక రవాణా చేయకుండా నిలువరించడానికి బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శంకర్ రావు మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వానికి, ప్రజలకు కూడా నష్టం జరుగుతుందని, ఇలాంటి చర్యలు ఎవరు చేసినా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# హెల్మెట్ ధరించటం బరువు కాదు..బాధ్యత

**బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించటం బరువుగా అనుకోకుండా నా బాధ్యతగా అనుకుని ప్రయాణం చేయాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మే-రకు బాపట్ల సూర్యలంక రోడ్డులో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు నేతృత్వంలో నియోజకవర్గం సిఐలు ఎస్సైలు సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించి హెల్మెట్ అక్కడే కొనుగోలు చేయించి హెల్మెట్ పెట్టుకోవడం వల్ల ఉపయోగాలను వాహనదారులకు వివరించారు. అటుగా ద్విచక్ర వాహనంపై వెళుతున్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పోలీస్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ ను ప్రశంసించి హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం వలన కలిగే అనర్థాలు కుటుంబం అనాథులుగా మారుతారని కుటుంబం కోసం మన జీవితం కోసం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

# గోడౌన్ లను ఆకస్మిక తనిఖీ

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**



**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 14 :** నేలకొండపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్ లో నిల్వ ఉన్న సన్న బియ్యం నాణ్యతను, నిల్వలను తనిఖీ చేశారు.. ఈ సన్న బియ్యం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లును వారు క్షుణ్ణంగా పరీశీలించారు.. ఎగుమతులు దిగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బియ్యం నిల్వల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు..

# అక్రమ మట్టి తవ్వకాలపై కేసు నమోదు..

**నేటి సాక్షి పాలేరు , నవంబర్ 14 :** కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా గ్రామ శివారు ప్రాంతం దుబ్బతండ సరిహద్దులోని భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ పైపు లైన్ల వద్ద గ్రామానికి జర్పూల రంగ జేసీబీ, ట్రిపర్ల సహాయంతో అక్రమంగా మట్టిని తరలించాడు.. అక్రమ మట్టి తవ్వకాలపై సమాచారం అందడంతో భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎండి ఆయేషా సుల్తానా ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా పైపు లైన్లకు 3మీటర్ల మేర డామేజ్ జరిగింది.. జేసీబీ సహాయంతో తవ్విన్నట్లు నిర్ధారించి ప్రభుత్వ ఆస్తికి నష్టం జరిగిందని సదరు వ్యక్తి పై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..

# పవన్ కళ్యాణ్ నీ విమర్శించే స్థాయి వైసీపీ లేదు

- **విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు విన్నకోట సురేష్ వెల్లడి**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మిధున రెడ్డికి లేదని జనసేన నాయకులు సురేష్ అన్నారు.. బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి. శేషాచల అటవీ ప్రాంతంలోని మంగళంపేట అటవీ భూముల్లో భారీ ఎత్తున కబ్జాలకు సంబంధించిన ఓ వీడియో విడుదల చేశారు. ఆ వీడియోలో స్పష్టంగా అడవిలో సుమారు రెండు లక్షల ఎర్రచందనం చెట్లకు పైనే ఆక్రమణకు గురైనట్లు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని, ఫారెస్ట్ లో విశాలాంధ్రమైన భవనం ఎలా నిర్మించాలని ఆ భవనానికి అనుమతులు ఉన్నాయని ప్రశ్నించారు.. పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ఎక్స్ వేదికలో ఉప ముఖ్యమంత్రి పై విమర్శలు సెటైర్లు వేయటం వారి అవినీతిని కప్పపుచ్చుకోవడమేనని ఆయన ధ్వజమెత్తారు..ఫారెస్ట్ లో సుమారు 2000 సంవత్సరంలో 76.74 ఎకరాలను కొనుగోలు చేశామని మరే అన్నారు.. మీరు కొనుగోలు చేసిన భూమి ని రీ సర్వే చేస్తే 103 ఎకరాలు ఎలా వచ్చిందని పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని ప్రశ్నించారు. 33 ఎకరాల అటవీ భూమిని కబ్జా చేశారని ఆయన అన్నారు. ఫారెస్ట్ ల్యాండ్ ని ఏ చట్ట ప్రకారం మీరు కొనుగోలు చేశారు మిధన్ రెడ్డి అని ప్రశ్నించారు. కబ్జా చేసిన స్థలంలోనే అక్రమ నిర్మాణాలు నిర్మించుకున్నారని ఆయన అన్నారు...ఈ భూములన్నీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి సంబంధించినవే కదా! అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ధైర్యంతో ప్రజలకు నిజాన్ని తెలియజేశారని తెలిపారు.. నిజాలు మాట్లాడిన పవన్ కళ్యాణ్ పై విమర్శించడం సరికాదని తిరుపతి రావడానికి మీ కుటుంబం భయపడుతుందని ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఎర్రచందనం దుంగలను ఇతర రాష్ట్రాలకు దేశాలకు తరలించిన ఘనత మీకే చెందుతుందని ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ నిజాయితీకి నిబద్ధతకు నిలువెత్తు రూపం ప్రజల కోసం నిజాయితీగా పని చేస్తూ తన జీతాన్ని కూడా చిన్నారులకు ఖర్చు పెడుతున్నారని, ట్రైబల్ ఏరియా ను సందర్శించి వారికి కావలసిన సదుపాయాలను రోడ్లు ఆఖరికి చెప్పులు బెడ్ షీట్లు తినడానికి పదార్థాలు తన సొంత ఖర్చుతో పంపించిన వ్యక్తిని మీరు ఎక్స్ లో ట్రోల్ చేస్తే రాష్ట్ర ప్రజలు నమ్మడానికి ఎవరు సిద్ధంగా లేరని పైకి ఉమ్మేస్తే అది మీ మీదే పడుతుందని గుర్తు చేశారు.. మీరు చేసిన అవినీతి త్వరలోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బయటపెడతారని ఆయన గుర్తు చేశారు. నీతి నిజాయితీ నిలువెత్తు రూపం పవన్ కళ్యాణ్ అని అన్నారు.. మీరు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎంత అవినీతి అక్రమాలు చేశారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని ఆయన గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గట్టుపల్లి తులసి కుమారి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా బూత్ కమిటీల ప్రమాణస్వీకారోత్సవం



- **చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణస్వీకారోత్సవం**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** కమిటీల ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారు, ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్ గారు, తుడా ఛైర్మెన్ దివాకర్ రెడ్డి గారు , పూతలపట్టు ఎమ్మెల్యే మురళి గారు. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల తెలుగు దేశం పార్టీ మండల,క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్, కమిటీ ప్రమాణ తెలుగుదేశం స్వీకారోత్సోవం తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి అధ్యక్షతన చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ఆధ్వర్యంలోఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుడా చైర్మన్ చమరపాకు దివాకర్ రెడ్డి,ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్, పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి డాక్టర్ మురళీ మోహన్, పాల్గొన్నారు ముందుగా పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఇటీవల కాలంలో మృతి చెందిన నాయకులకు, కార్యకర్తలకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు సీనియర్ నాయకులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు మృతి చాలా బాధాకరం నాకు అత్యంత ఆప్తమిత్రుడు... ఆయన మృతికి సంతాపంగా రాబోవు నా జన్మదిన వేడుకలకు నేను దూరంగా ఉంటాను దయచేసి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు సహకరించాలని పులివర్తి నాని విజ్ఞప్తి చేశారు తెలుగుదేశం పార్టీకి బలం..బలగం...కార్యకర్తలే.... యువత తెలుగుదేశం పార్టీకి మూలస్తంభం లాంటిదని అన్నారు చంద్రగిరి నియోజకవర్గాన్ని గత వైసిపి పాలకులు భూకబ్జాలతో, దౌర్జన్యాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పాలను కొనసాగించారన్నారు గత వైసిపి పాలకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ్ముడు రఘునాథ రెడ్డి చేయని అరాచకం, దౌర్జన్యం, దాష్టికాలు ప్రజలకు తెలియంది కాదన్నారు నాతో పాటు మన పార్టీ నాయకులు నియోజకవర్గ ప్రజలందరికీ ఎప్పుడు అందుబాటులో ఉంటూ మీకు ఏ కష్టమొచ్చినా అన్ని విధాలా అండగా నిలుస్తామన్నారు నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఈరోజుటి వరకు నా సొంత పనులపై మన అధినాయకుడిని కానీ యువ నాయకుడిని కానీ కలవలేదు. ,చంద్రగిరిని అన్ని విధాల అభివృద్ధి పదం వైపు తీసుకువెళతానన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని చంద్రగిరి మరింత అభివృద్ధికి చేస్తామన్నారు రానున్న స్థానిక ఎన్నికలలో కూడా కార్యకర్తలు చెప్పిన వారే నాయకులవుతారు కార్యకర్తల మనసెరిగి నేను పని చేస్తనని తెలిపారు చంద్రగిరి నియోజవర్గంలోని ఆరు మండలాలలో పదవులు చేపట్టిన వారి చేత తెలుగుదేశం పార్టీ ఆశయాలకు పవిత్ర లక్ష్యాలకు కట్టుబడి ఉంటూ పార్టీ సభ్యునిగా క్రమశిక్షణతో ప్రజాసేవాభావంతో నిరంతరం పాటుబడుతూ... నిస్వార్థం, అవినీతి- అక్రమాలకు పాల్పడకుండా దీక్షాదక్షతలతో, అంకితభావంతో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను ప్రతిపత్తిని పరిరక్షించేందుకు ఎల్లప్పుడు కృషి చేస్తూ పార్టీ మరియు ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, నిత్య చైతన్యంతో పార్టీకి ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు నా వంతు కర్తవ్యాన్ని, విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని మండల, బూత్, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ ల చేత ప్రమాణస్వీకారం చేయించిన ఎమ్మెల్యే పులివర్తి నాని , జిల్లా పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్ ,పూతలపట్టు ఎమ్మెల్యే మురళి ,తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీకి కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. మన పార్టీ కార్యకర్తలు నాయకులు మృతి చెందిన వారందరికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. గత కొద్ది నెలల క్రితం పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు మృతితో నా మనసు కలత చెందింది. నాకు అత్యంత ఆప్త మిత్రుడిని కోల్పోయాను అందుకే రాబోయే జన్మదిన వేడుకలకు నేను దూరంగా ఉంటాను. ప్రతి ఒక్కరూ సహకరించండి. గత వైసిపి పాలనలో చెవిరెడ్డి చెవిరెడ్డి తమ్ముడు వారి నాయకులు చేయని అరాచకాలు దౌర్జన్యాలు దాష్టికాలు ప్రజలకు తెలియంది కాదు. వేటగాడు పక్షుల కోసం గింజలు చల్లి వలతో పట్టినట్టు... గత వైసిపి పాలకుడు నియోజకవర్గ ప్రజలకు కానుకలు, డబ్బులను ఎరగా చూపి గెలవాలనుకున్నారు కానీ నియోజకవర్గ ప్రజలు తెలివైనవారు.... వైసిపి వాళ్ళు ఎన్ని ఎత్తులు వేసిన.. చిత్తు చేస్తూ.. అభివృద్ధి, ప్రజా సంక్షేమం కావాలన్నా ఉద్దేశంతోనే టిడిపిని గెలిపించారు. మన పాలనలో ఎన్నికలు ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజల్లో ఉందామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు దగ్గర నుండి క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ బూత్ కమిటీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతి ఒక్కరు విధిగా పార్టీ విధి విధానాలను పాటించాలి. కమిటీలో ప్రతి ఒక్క సభ్యుడు ప్రజలకు అందుబాటులో ఉండి .. పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల కోసం వారంలో ఐదు రోజులు చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజాసమస్యలు తెలుసుకొని వీలైనంతవరకు సత్వరం పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తా... మరి కొన్ని సమస్యలు సాధ్యాసాధ్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అప్పచెబుతాం .... నాకు కూడా కార్యకర్త కష్టాలు తెలుసు.... నేను కార్యకర్త స్థాయి నుండి ఎమ్మెల్యే వరకు అధినాయకుడు అడుగుజాడల్లో నడుస్తూ... పార్టీ సిద్ధాంతాలకు లోబడి కష్టపడి వచ్చినవాడినే. కార్యకర్తనైన, నాయకుడైన, ఎవరినైనా ఒకే విధంగా గౌరవించే పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకల ద్వారా పార్టీ కేడర్‌లో నూతన ఉత్సాహం రేకెత్తి, బలమైన సంస్థాగత నిర్మాణానికి దోహదం చేస్తుందని అన్నారు. పార్టీలోని సీనియర్ నాయకులు కొత్త కమిటీ సభ్యులను ప్రోత్సహించాలని కోరారు. ప్రతి నాయకుడు తన అధికారిక సోషల్ మీడియా పేజీలో వేడుకల ఫోటోలు, వీడియోలను షేర్ చేయాలని పిలుపునిచ్చారు. కొత్త కమిటీలతో తెలుగుదేశం పార్టీ గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలపడుతోందని, ఈ వేడుకలు కేవలం ఆచారపరమైనవి కాదు, అవి మన కేడర్‌లో ఐక్యత, ఉత్సాహం, నిబద్ధతకు ప్రతీక అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం అధ్యక్షులు,సి ఆర్ రాజన్, తుడాచైర్మన్ దివాకర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి మోహన్ లు ప్రసంగించారు కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పసందైన విందు భోజనాలు ఎమ్మెల్యే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల సమరంలో ఎన్డిఏ కమలం దే విజయం

- **రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్**

**నేటి సాక్షి ప్రతినిధి రంగారెడ్డి నవంబర్ 14:** రంగారెడ్డి జిల్లా.. రంగారెడ్డి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ మాట్లాడుతూ...బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమి భారీ గా 204 స్థానాల్లో ఘనవిజయం ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ మాట్లాడుతూ...రాష్ట్రంలో ఎన్నికలు ఎక్కడ జరిగినా నరేంద్ర మోడీ చరిత్ర సృష్టించడం అనేది జరుగుతుందని బీహార్ లో రెండవసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ గెలుపు కు ప్రజల సహకరించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ చోరీ అంటూ బిజెపి పై విమర్శలు కురిపించినప్పటికీ రాహుల్ గాంధీ ప్రజలు పక్కనపెట్టి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని స్వాగతించారని అన్నారు తెలంగాణలో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది బిజెపి సీట్లు రాలేదు అంటే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీ చేసినట్లేగా అని విమర్శించారు ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం నరేంద్ర మోడీపై విమర్శలు మానుకోవాలని కుండే కుమార్ హెచ్చరించారు



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
15 నవంబర్ 2025


# అంగన్వాడి కేంద్రంలో 'బాలల దినోత్సవం"

- వివిధ వేషధారణలతో పాల్గొన్న చిన్నారులు
- విద్యార్థులు అన్ని రంగాలల్లో రాణించాలి : సిడిపిఓ మమత



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని సీతారాంపురం సెక్టార్ పరిధిలోని సీతారాంపురం-1వ, 4వ అంగన్వాడి కేంద్రంలో

శుక్రవారం అర్బన్ సిడిపిఓ ఆర్.మమత చిన్నారులతో కలిసి, ఘనంగా బాలల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వేషధారణలతో అలంకరించుకొని వొచ్చారు. ఈ సందర్భంగా సిడిపిఓ మమత చిన్నారులతో, ముచ్చటించి, వారి యొక్క సంతోషాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా వివిధ వేషధారణలతో చక్కగా అలంకరించుకొని వచ్చిన చిన్నారులందరికి స్నాక్స్ బాక్స్, బిస్కెట్ లు బహుమతిగా అందించి, తమ యొక్క హర్షాన్ని వ్యక్తం చేస్తారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ పద్మ, బ్లాక్ కో-ఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్స్ విజయ, గౌస్యా, నజీమా లు పాల్గొన్నారు.ఆలగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో : ఆలగడప సెక్టార్ పరిధిలోని, ఆలగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "బాలల దినోత్సవం" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అర్బన్ సిడిపిఓ మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాల, బాలికలు బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, బాలబాలికలు ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు పొందాలని, న్యూట్రిషన్ ఫుడ్, రక్తహీనత గురించి వివరించారు. పాఠశాల విద్యార్థులకు "బాలల హక్కులు-చట్టాలు" అనే అంశం పైన వ్యాస రచన పోటీ నిర్వహించి, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ రాధిక, కవిత, పాఠశాలలు అధ్యాపకులు, అంగన్వాడీ టీచర్స్ మణెమ్మ, సైదాభి, అరుణ, పద్మ, సునిత, వనజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నవీన్ యాదవ్ గెలుపు

**బూత్ స్థాయిలో వినయ్ కుమార్ గౌడ్ కీలక పాత్ర**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ : హైద్రాబాద్ , నవంబర్ 14:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సాధించిన చారిత్రాత్మక విజయం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వం, ప్రజలతో ఆయనకున్న అనుబంధం ఈ విజయానికి ప్రధాన బలం అయింది. ఈ ఎన్నికను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త యుద్ధరంగంలో సైనికుడిలా శ్రమించాడని పార్టీ నాయకులు వెల్లడించారు. ముఖ్యంగా వెంగళరావు నగర్ 127వ బూత్ కు చెందిన వినయ్ కుమార్ గౌడ్ , కాంగ్రెస్ విజయంలో అత్యంత కీలక పాత్ర పోషించారని పార్టీ శ్రేణులు ప్రశంసిస్తున్నాయి. యుద్ధరంగం లాంటి ప్రచారం - వినయ్ కుమార్ గౌడ్ కృషి విశేషం ఁత ఒక నెల రోజులుగా రాత్రింబగళ్లు తిరుగుతూ, ప్రతి ఇంటికీ చేరుకుని, ప్రతి ఓటును సమీకరించేందుకు వినయ్ కుమార్ గౌడ్ తీవ్రంగా కృషి చేశారు. బూత్ స్థాయిలో భారీ మెజారిటీ సాధించడమే కాకుండా, సమీప బూత్‌లను కూడా ప్రభావితం చేసే విధంగా ఆయన చేసిన సమన్వయం కాంగ్రెస్‌కు మంచి ఊతమిచ్చింది. గ్రౌండ్ స్థాయి బూత్ మేనేజ్‌మెంట్, వ్యూహాత్మక ప్రచారం, ప్రజలతో మమేకం ఈ మూడు అంశాలు వినయ్ కుమార్ గౌడ్ కృషిని ప్రత్యేకంగా నిలబెట్టాయి. రేవంత్ రెడ్డి నాయకత్వంపై నిబద్ధత - విజయానికి శక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కలిగిన పూర్తి విశ్వాసం, అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం చూపిన అంకిత భావయవినయ్ కుమార్ గౌడ్ పోరాటానికి మరింత బలం చేర్చాయి. పార్టీ నాయకత్వం పట్ల భక్తి, క్రమశిక్షణ, త్యాగం కలిసి ఈ అద్భుత విజయాన్ని సాధ్యమయ్యేలా చేశాయి. ప్రజల తీర్పు - కాంగ్రెస్ పట్ల తిరుగులేని విశ్వాసం ఈ విజయం కేవలం ఒక ఎన్నికల ఫలితం కాదు.ఇది ప్రజల విశ్వాసం, కార్యకర్తల అంకితభావం, నాయకత్వంపై నమ్మకం ఈ మూడు కలయికగా నిలిచే చారిత్రాత్మక తీర్పు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం రాబోయే రాజకీయ పరిస్థితులపై కీలక ప్రభావం చూపేలా ఉందని రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# యూ డైస్, అపార్ అప్డేట్ వేగంగా పూర్తి చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్..
- కేజీబీవీల్లో కావాల్సిన వసతులపై ఆరా..!



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల: ( కోక్కుల వంశీ ) :** అన్ని విద్యాలయాల్లో యూ డైస్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యూ డైస్, అపార్, రెసిడెన్షియల్ విద్యాలయాలు, కేజీబీవీ లు తదితర అంశాలపై కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలో వివిధ విద్యాలయాలు 628 ఉన్నాయని, అన్ని స్కూళ్లలో యూ డైస్ ప్రక్రియ, అపార్ అప్డేట్ 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. బర్త్ సర్టిఫికెట్ జారీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత ఆర్డీవో, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ ప్రక్రియ వంద శాతం పూర్తి చేస్తే ప్రతి ప్రభుత్వ పథకం అమలు, వసతుల కల్పన, సిబ్బంది నియామకం, నిధుల మంజూరుకు ఎంతో కీలకమని తెలిపారు. స్కూల్స్, కాలేజీల బాధ్యులు ప్రణాళిక ప్రకారం పనిని పూర్తి చేయాలని ఆదేశించారు. ఇటుక బట్టీలు, రైస్ మిల్లులు, క్వారీలు తదితర స్థలాల్లో పనిచేస్తున్న కూలీల పిల్లలకు వర్క్ సైట్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, ఆ పిల్లలకు విద్యను అందించాలని, కావలసిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. బాల కార్మికులు, బిక్షాటన చేస్తూ పిల్లలు కనిపించకూడదని స్పష్టం చేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? కావాల్సిన వసతుల పై ఆరా తీశారు. పూర్తి స్థాయిలో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని సూచించారు. ప్రతి విద్యాలయంలో సీసీ కెమెరా పెట్టాలని పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, డీటీ డబ్ల్యూఓ సంగీత, జీసీడీఓ పద్మజ, మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కేజీబీవీల ఎస్ఓలు, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు, పారిశుధ్యం, పౌష్టికాహారంపై సమగ్ర సమీక్ష




- నిజాంపేట్ జెడ్పీ హై స్కూల్ పర్యటనలో పాల్గొన్న విద్యా కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్న శివారెడ్డి
- బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో మమేకం

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నిజాంపేట్,నవంబర్:14 :** బాలల దినోత్సవం సందర్భంగా తెలంగాణ విద్యా కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్న శివారెడ్డి శుక్రవారం నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. "విద్య యువత భవిష్యత్తును నిర్మిస్తుందిబీ యువత ఒక దేశ భవిష్యత్తును నిర్మిస్తారు" అనే సందేశంతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాల్సిన అవసరాన్ని ఆమె గుర్తుచేశారు. ఈ పర్యటనలో భాగంగా పాఠశాల విద్యార్థులతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలు, చదువు పట్ల ఆసక్తి, మరియు భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలు, అవసరాలు ఆలకించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు. తరువాత పాఠశాలలో జరిగిన పేరెంట్స్- టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న జ్యోత్స్న శివారెడ్డి , తల్లిదండ్రులతో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, సాధనపై మాట్లాడారు. పిల్లల అభ్యాసంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత ముఖ్యమని ఆమె పేర్కొన్నారు.

**సదుపాయాల పరిశీలన:**

పాఠశాల మౌలిక సదుపాయాలు, తరగతి గది వాతావరణం, పారిశుధ్యం, తాగునీటి వసతులు, వంటగది పరిశుభ్రత, విద్యార్థులకు అందించే పౌష్టికాహార నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు. భోజనశాల, వంటగది పరిశీలన సందర్భంగా విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. అలాగే బోధన ప్రమాణాలు, విద్యార్థుల అభ్యాస నైపుణ్యం, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాల వినియోగంపై కూడా ఆమె సమీక్ష నిర్వహించారు.

**అధికారులకు సూచనలు:**

పాఠశాల అభివృద్ధి కోసం అవసరమైన సదుపాయాలను మరింత మెరుగుపరచాలని, విద్యార్థులకు ఉత్తమ వాతావరణం కల్పించాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,అధికారులు ఒకే వేదికపై కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

# సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పాటుకు తన వంతు కృషి



**నేటి సాక్షి ( భూమయ్య ) మెదక్ జిల్లా కొల్చారం :** జాగృతి జనం బాట పేరుతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మొదటి రోజు కొల్చారం మండలంలోని పోతం చెట్టిపల్లి టి పాయింట్ వద్ద మాట్లాడుతూ మల్లీ నాతో సూరి అటువంటి మహానుభావుడు పుట్టినటువంటి ప్రాంతం. కాళిదాసు లాంటి మహాకవిని ప్రపంచానికి పరిచయం చేసిన మన మల్లీనాత సూరి. కొల్చారం లో ఒక సంస్కృత యూనివర్సిటీ ప్రారంభించాలని పదేపదే ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. దురాదృష్టవత్తు ఆ పని చేసుకోలేకపోయాం. కొల్చారం కేంద్రంగా జరుగుతేనే ఆ మహానుభావుడికి సరైనటువంటి వారసులుగా మిగులుతాము. కొల్చారంలో సంస్కృత విశ్వవిద్యాలయం సాధన కోసం నా వంతు ప్రయత్నం చేస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.

# ప్రజా సేవలో ప్రతినిత్యం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 14 :** ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తామన్నారు.

# చిన్నారుల కన్నీళ్లను తుడిచిన కార్తీక్ రెడ్డి

**2,00,000 ఆర్థిక సహాయం**



**నేటి సాక్షి న్యూస్ ప్రతినిధి చేవెళ్ల న్యూస్ రంగారెడ్డి జిల్లా :** చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన ఇద్దరు చిన్నారుల కోసం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముందుకు వచ్చి ఉదారత చూపారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప, లక్ష్మీ దంపతులు అమానుష ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుమార్తెలైన భవానీ, శివలీల అనాథలయ్యారు. ఈ ఘటన వివరాలు "చేవెళ్ల న్యూస్" వాట్సాప్ గ్రూపులో చర్చకు రావడంతో చిన్నారుల పరిస్థితి అందరినీ కలిచివేసింది. పరిస్థితిని తెలుసుకున్న కార్తీక్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, సంరక్షణ కోసం రూ. 2లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఆయన చేసిన ఈ సేవా కార్యక్రమం గ్రూప్ సభ్యులతో పాటు స్థానిక ప్రజల ప్రశంసలను పొందుతోంది. ఇలాంటి మానవీయ స్పందన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తుకై మరింత మంది ముందుకు రావాలని "చేవెళ్ల న్యూస్" గ్రూప్ తరఫున పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. అదే సమయంలో వారి తరఫున కార్తీక్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# గుజరాత్ లో సైబర్ మోసగాళ్ల పట్టివేత

- నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన కాగజ్ నగర్ టౌన్ పోలీసులను, డి.ఫోర్.సి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ
- ఆన్లైన్, సైబర్ క్రైమ్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్త వహించండి- జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐ.పి.ఎస్



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి నవంబర్ 14 :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సైబర్ క్రైమ్ కేసు కు సంబంధించిన ముగ్గురు నిందితులను పట్టుకున్నట్లు కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో .జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. తేదీ:19.08.2025 న కాగజనగర్ కు చెందిన గద్దల కిరణ్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కాగజనగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయటం అయింది. సైబర్ క్రైమ్ నిందితులను పట్టుకునేందుకు కాఘజనగర్ టౌన్ ఎస్ఐ ప్రశాంత్ తో పోలీస్ ప్రత్యేక బృందం గుజరాత్ రాష్ట్రానికి పంపడమైనది. అక్కడ జరిగిన దర్యాప్తులో ముగ్గురు నిందితులు గుర్తించి, నిందితులను విడివిడిగా విచారించాము.

1) కడవల భవేశ్ సీదా భాయ్ (27 సంవత్సరాలు) నిందితుడు టైలరింగ్ పనిచేస్తూ అహ్మదాబాద్‌లో నివసిస్తున్న భవేశ్‌ను విచారించగా, తన వివరాలు ఆధార్/పాన్ సాయంతో ఐ డి ఎఫ్ బి ఫస్ట్.బ్యాంకులో కరెంట్ అకౌంట్ తెరవించి, ఆ అకౌంట్‌ను రాథోడ్ రాహుల్ నిర్వహించేవాడని తెలిపాడు. అకౌంట్‌లో వచ్చిన మొత్తాలను చెక్ ద్వారా డ్రా చేసి రాహుల్‌కు అందజేస్తూ, ప్రతిసారి కమీషన్‌గా రూ. 3,000/- పొందేవాడని ఒప్పుకున్నాడు. 30.04.2025 న రూ. 50,000/- తన అకౌంటులో జమ కాగా, మొత్తం రూ. 1,32,000/-ను రాహుల్‌కు ఇచ్చినట్లు తెలిపాడు. మధ్యాహ్నం 12:00 గంటల సమయంలో స్థానిక పోలీసులు, తెలంగాణ పోలీసులతో కలిసి తమ ఇంటి వద్ద తనను పట్టుకున్నారని తెలిపాడు.

2) రాథోడ్ రాహుల్ హాజ భాయ్ (28 సంవత్సరాలు) – నిందితుడు కూలీ పనులు చేసుకునే రాహుల్‌ను విచారించగా, సాహు ప్రదీప్ సూచన మేరకు భవేశ్ చేత అకౌంట్ తెరవించి కమిషన్‌గా రూ. 9,000/- పొందినట్టు తెలిపాడు. అకౌంట్‌లో జమకాబడిన మొత్తాన్ని చెక్ ద్వారా డబ్బుగా తీసి సాహు ప్రదీప్‌కు అందజేసేవాడని ఒప్పుకున్నాడు. మధ్యాహ్నం 12:00 గంటలకు భవేశ్ ఇంటి వద్ద నిందితులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారని తెలిపాడు. తర్వాత మా బృందానికి సాహు ప్రదీప్‌ను చూపడానికి ముందుకు వచ్చి, అంబికా ఐస్ క్రీమ్ షాప్ వద్ద అతడిని గుర్తు చూపాడు.

3) సాహు ప్రదీప్ (21 సంవత్సరాలు) నిందితుడు విద్యార్థి అయిన ప్రదీప్‌ను విచారించగా, అభిషేక్ సోలంకి సూచన మేరకు అకౌంట్లు తెప్పించి, వాటి ద్వారా జరిగే ట్రాన్సాక్షన్లపై కమిషన్ పొందుతున్నట్టు ఒప్పుకున్నాడు. భవేశ్ మరియు రాహుల్‌ను ఈ విధంగా ప్రేరేపించి అకౌంట్లు తెరవించాడని తెలిపాడు. గత కొంతకాలంగా ఈ వ్యవహారాన్ని కొనసాగిస్తూ ఉన్నట్లు వెల్లడించాడు. ముగ్గురు నిందితుల నేర ఒప్పుదల అనంతరం సైబర్ నేరంలో ఉపయోగించిన బ్యాంక్ అకౌంట్లు, లావాదేవీల వివరాలు సేకరించి, కేసుకు సంబంధించిన తదుపరి దర్యాప్తు జరుగుచున్నది.ఈ సైబర్ నేరస్తులను పట్టుకోవడంలో కృషిచేసిన కాగజ్నగర్ టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, ఎస్ఐ ప్రశాంత్, డి4సి (డిస్టిక్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్) ఇన్స్పెక్టర్ రవీందర్, ఎస్సై తేజస్విని మరియు డి ఫోర్ సి టీమ్ ను ఎస్పీ . ప్రత్యేకంగా అభినందించారు. ఆన్లైన్, సైబర్ క్రైమ్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని, ఎవరైనా సైబర్ క్రైమ్ కి గురి అయ్యినట్లాతే 1930 కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పి వాహిదుద్దీన్, కాగజ్నగర్ టౌన్ సిఐ ప్రేమ్ కుమార్, డి ఫోర్ సి ఇన్స్పెక్టర్ రవీందర్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, డి.ఫోర్.సి ఎస్.ఐ తేజస్విని పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 14 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఘనవిజయం సాధించిన సందర్భంగా ఈరోజు సీఎం నివాసంలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కలిసి శాలువాతో సత్కారించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు..

# మూడు తూలాల బంగారం పుస్తెల తాడు చోరీ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారం పుస్తెల తాడు చోరీ చేసిన సంఘటన శుక్రవారం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ 2వ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....శుక్రవారం మధ్యాహ్నం బంగారుగడ్డకు చెందిన శిరంశెట్టి లక్ష్మీ (55) సం.ల యొక్క మెడలో నుంచి సుమారు మూడు తులాల బంగారు పుస్తెల తాడును, తన వెనకాల నుండి ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్ పై వచ్చి మెడలో నుంచి అపహరించుకొని వెళ్ళినారని ఫిర్యాదు చేసినట్లు మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ వారు తెలిపారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు వారు విలేకరులకు వివరించారు.

# కొత్తగా ఎన్నికైన ప్రెసిడెంట్ లకు ఘనంగా సన్మానం

ఉమారాణి.. తహసీల్దార్ ( కొత్తపల్లె)



**నేటి సాక్షి కొత్త పల్లె నవంబర్ 14 :** ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని కొత్తగా ఎన్నికైన డివిజన్ ప్రెసిడెంట్ గా డిప్యూటీ తహశీల్దార్ పెద్దన్న, కి మరియు వైస్ ప్రెసిడెంట్ గా డిప్యూటీ తహశీల్దార్ అయినటువంటి కే. అరుణ నీ కొత్తపల్లె ఎమ్మార్వో, ఉమారాణి వీరిని ఘనంగా శాలువాలతో పూలమాలతో సత్కరించి, మరియు సన్మానం చేయడం జరిగింది. ఎమ్మార్వో ఉమారాణి మాట్లాడుతూ ఆత్మకూరు డివిజన్ పరిధిలో అధ్యక్షుడు అయినటువంటి డిప్యూటీ తహశీల్దార్ పెద్దన్న, కి మరియు కొత్తపల్లె డిప్యూటీ, తహశీల్దార్ అయినటువంటి కే అరుణ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. మన రెవెన్యూ సంబంధించిన ఏ విషయంలో కూడా కార్యక్రమం లో పాల్గొని మనకు మన రెవెన్యూ శాఖకు మరియు ఉద్యోగులకు అన్ని విధాలుగా మీరు మంచి మంచి సేవలు అందించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుకుంటున్నాను అని ఉమారాణి తెలుపడం జరిగింది. అంతేకాకుండా వీరికి ఈ ప్రెసిడెంట్ పదవి బాధ్యతలు వచ్చినందుకు, కొత్తపల్లె వీఆర్వో లు కూడా శాలువాలతో అరుణ మేడం గారికి ఘనంగా సన్మానించారు. చాలా సంతోషంగా ఉంది అని వీఆర్వోలు తెలపడం జరిగింది.

# నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో ఘనంగా చిల్డ్రన్స్ డే




**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 14:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారంలో గల నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో చిన్నారుల ఆట పాట నవ్వులతో రంగు రంగుల వేషధారణలతో పండుగ వాతావరణం లా మారింది. చిన్నారుల పై నెహ్రూ అపారమైన ప్రేమను గుర్తుచేసు కుంటూ, ఆయన జయంతిని సంతోషంతో జరుపు కున్నారు. టెడ్డి బేర్ వేషధారణలో వచ్చిన విద్యార్థులు అందరి దృష్టిని ఆకర్షించారు. నృత్యాలు, పాటలు, ప్రసం గాలు వంటి ఆకట్టుకునే ప్రదర్శనలు కార్యక్రమానికి మరింత ఆనం దాన్నిచ్చాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యం.వై. రాజేశ్ కుమార్ మాట్లాడు తూ,"ప్రతి పిల్లలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ప్రతిభ వెలుగులోకి రావడానికి ఇలాంటి సంబరాలు, సృజనాత్మక వేదికలు ఎంతో అవసరం. మా పాఠశాలలో చదువుతో పాటు విలువల్ని, ఆనందా నుభూతిని పంచే కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం" అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కలిసి కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు. చివరగా విజ్ఞానంతో పాటు చిరునవ్వులు పంచే బాలల దినోత్సవం విద్యార్థులకు చిరస్మరణీయంగా నిలిచింది.

# గిరిజన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



- బాలల దినోత్సవం సందర్భంగా గిరిజన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ
- తిరుపతి జిల్లా విద్యాశాఖ-రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సంయుక్త కార్యక్రమం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం లో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న షెడ్యూల్డ్ ట్రైబ్ (గిరిజన) బాలబాలికల్లో రోజూ 3 కిలోమీటర్లకుపైగా నడిచి పాఠశాలకు హాజరవుతున్న 30 మంది విద్యార్థులకు, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల సౌజన్యంతో సైకిళ్లు అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా డీఈఓ కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ విద్య కు గిరిజన బాలబాలికలు ఎప్పుడూ దూరం కాకూడదని అందరూ చదవాలి అందరూ ఎదగాలనే జాతీయ విద్యావిధాన లక్ష్యాన్ని చేరుకోవాలని ఇలాంటి కార్యక్రమాల ద్వారా గిరిజన పిల్లలు బడికి దగ్గరవుతారని సైకిళ్లు అందడంతో వారు ప్రతిరోజూ పాఠశాలకు సులభంగా, సమయానికి చేరుకోగలుగుతారని. భావితరాల పురోగతికి ఇలాంటి సేవా కార్యక్రమాలు అనివార్యం, దాత డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్లకి విద్యాశాఖ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము దాత రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల మాట్లాడుతూ విద్య ప్రతి చిన్నారి హక్కు అని దూర గ్రామాల నుంచి నడిచి పాఠశాలకు వచ్చే గిరిజన విద్యార్థులకు సైకిల్ ఒక సాధనం మాత్రమే కాదు అవకాశాల కొత్త ద్వారమని పిల్లలు చదువులో రాణించి, కుటుంబాలకూ సమాజానికీ ఆదర్శంగా ఎదగాలని కోరుకుంటున్నాను. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు.జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరిల్ ఆఫీసర్ గౌరీ శంకర్ రావు మాట్లాడుతూ బాలల దినోత్సవం రోజున గిరిజన పిల్లలకు సైకిల్ పంపిణీ చేస్తున్న రమేష్ నాథ్ లింగుట్లకి ధన్యవాదాలు తెలియజేశారు..కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష అధికారులు శివశంకర్,సురేష్, డాక్టర్ సుధాకర్ నాయుడు,మీనాక్షి, పుష్ప భువనేశ్వరి,ధనంజయ నాయుడు, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొర్రిమేకల దేవరాజులు, స్వచ్ఛంద సేవా సంస్థ ల ప్రతినిధులు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రాజేంద్ర చెట్టి, వేమన విజ్ఞాన కేంద్రం మల్లారపు నాగార్జున, దివ్యాంగ్ సంస్థ మునిలక్ష్మి,జన విజ్ఞాన వేదిక రెడ్డప్ప, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.. తల్లిదండ్రులు దాతల సేవాభావాన్ని హర్షిస్తూ, ఈ కార్యక్రమం పిల్లల విద్యాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అభినందించారు.

# బాలికల సర్వతోముఖాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం





## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** బాలికల సర్వతోముఖాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలో గిరిజన బాలికల గురుకుల పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లను ఎమ్మెల్యే బిఎల్ఆర్ సందర్శించారు. ఈ సందర్భంగా పండిత్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, బాలికలకు మిఠాయి, చాక్లెట్లు పంచి, బాలల దినోత్సవం సంబరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్మషం లేని మనస్తత్వం కలిగిన విద్యార్థులకు ప్రేమ ఆప్యాయతలు పంచి చేర తీసినప్పుడే ఉన్నతమైన వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుందని అన్నారు. నైతిక విలువలు ఉత్తమ క్రమశిక్షణ తల్లిదండ్రులను పెద్దలను గౌరవించే తత్వాన్ని పెంపొందించి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి పునాదులు వేయాలని ఉపాధ్యాయులను కోరారు. గ్రామీణ, అట్టడుగు వర్గాల బాలికలు చదివే గురుకులాలు, కేజీబీవీ లలోని బాలికలకు తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యతలు కూడా ఉపాధ్యాయులే బాధ్యత వహించి, ఉన్నత చదువులు చదివే విధముగా ప్రోత్సహించాలని, కనీసం గ్రాడ్యుయేషన్ పూర్తయ్యే వరకు వివాహాలు చేసుకోకుండా, ఉన్నత చదువులు కొనసాగించే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలను ఆదరించి ఇష్టపడే వ్యక్తులు ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని వారిని హింసించడం చట్టరీత్యా నేరమని, బాలల హక్కులు కాపాడటానికి ప్రతి పౌరుడు కృషి చేయాలని తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ద్వారా మంజూరైన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక సౌకర్యాలు కల్పించుటకు ప్రణాళికలు సిద్ధపరిచామని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని అలివేలు మంగమ్మ, మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్, ప్రిన్సిపాల్ కవిత, ప్రత్యేక అధికారి కవిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు





- **బాలల దినోత్సవం వేడుకలు ( అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు)**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, నవంబర్ 14 :** మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ, రాస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రేణిగుంట మండలం తారకరామా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వసంత బాయి మాట్లాడుతూ పిల్లలకి అమలు చేయబడిన ప్రధానమైన నాలుగు హక్కులు జీవించే హక్కు ,రక్షణ హక్కు ,అభివృద్ధి హక్కు ,పాల్గొనే హక్కు గురించి వివరించారు పిల్లల రక్షణ కొరకు జిల్లాస్థాయిలో బాలల రక్షణ విభాగం ఏర్పాటు చేయబడడం జరిగిందని , పిల్లలకి ఎటువంటి సమస్యలు ఉన్న 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలియపరిచారు. మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మంజరి మాట్లాడుతూ పిల్లలందరూ చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని ఆశించడం జరిగింది. ఈ రోజుల్లో పిల్లలకు చదువుకోవడానికి చాలా అవకాశాలు ఉన్నాయని , టెక్నాలజీని దుర్వినియోగం కాకుండా మంచి విషయాల కోసం వాడాలని పిల్లలకు హితబోధ చేయడం జరిగినది. డిసిపిఓ శివశంకర్ మాట్లాడుతూ పిల్లలకు ఎటువంటి సమస్యలు ఉన్నా రక్షణ కొరకు 1098 డిసిపియు వ్యవస్థ పని చేయడం జరుగుతుందని, బాల కార్మికులు, బాల్య వివాహాలు, దూషణలు జరుగుతున్న ,అలాంటి సమాచారం తెలియపరచాలని, పిల్లలందరూ సురక్షితమైన వాతావరణంలో ఎదుగుతూ చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని దేశాభివృద్ధికి తోడ్పడాలని చెప్పడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జిల్లాస్థాయి అధికారులు మా పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపియు సిబ్బంది దేవయాని రాస్ కోఆర్డినేటర్స్ భారతి, శైలజ, ఐసిడిఎస్ సిబ్బంది , ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు

# బీహార్ అసెంబ్లీలో బీజేపీ భారీ విజయం

## కోరుట్లలో మిన్నంటిన సంబరాలు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించడంతో జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు. పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో భారీగా పటాకులు కాల్చి, బాణాసంచా పేల్చి విజయోత్సవం జరిపారు. కేంద్రంలో కొనసాగుతున్న అభివృద్ధి పాలనకు ప్రజలు మద్దతు పలికిన సందర్భంలో ఈ విజయం మరింత ఉత్సాహాన్నిచ్చిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా. రాచకొండ యాదగిరి బాబు,పార్లమెంట్ కో- కన్వీనర్ గుంటుక సదాశివ్,రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్,చెట్లపెల్లి సాగర్,జిల్లా నాయకులు సుదవేణి మహేష్, చిరుమల ధనంజయ్,మాడవేణి నరేష్, పోతుగంటి శ్రీనివాస్,అక్కినపల్లి వెంకటరమణ, గిన్నెల శ్రీకాంత్, తోట రాజేష్,ఒళ్లోజి నగేష్, సడిగే మహేష్, ఉప్పులూటి రాఘవులు,ఎల్లాల నారాయణరెడ్డి, ముల్క ఆంజనేయులు, దామ శ్రావణ్,ప్రశాంత్, పాతర్ల శంకర్, గోనె సాయి తదితర నాయకులు - కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ విజయం వెనుగుమట్లలో సంబరాలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** బీహార్ లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో బీజేపీ శ్రేణులు సంబరాలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ నేత ఏలేటి లింగారెడ్డి, నేరెళ్ల లక్ష్మీ నారాయణ, ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. దేశంలో మరోసారి మోదీ హవా ఎలా ఉంది ఈ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నిరూపితమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లాల శైలేందర్ రెడ్డి, మార్త లవన్, ఓడ్నాల రాజేశం, గజెంగి శ్రీనివాస్ మహేందర్ నక్క నరేష్ రాజు గౌడ్ అనంత రెడ్డి మల్లారెడ్డి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులు



**నేటి సాక్షి నారాయణపేట నవంబర్ 14, :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యములో సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ శ్రీ.చంద్రశేఖర్ రెడ్డి గారికి జిల్లాలోని ప్రభుత్వ అధికారులు సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తూ, అడిగిన సమాచారాని కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి దాకా ఆర్టీఐ బోర్డు లు సెక్షన్ 5(2),5(3) ప్రకారం సమాచార హక్కు చట్టం-2005 బోర్డులు నిర్వహించాలి కానీ నిర్వహించడం లేదు. అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జ్ గణేష్ ,మద్దూరు మండల అధ్యక్షులు పి వెంకటయ్య ,మురళి ,రాములు తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యాలను స్వీకరించినపుడే విజయం సొంతం

## సుక్రితానంద స్వామీజీ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** విజయాలను సాధించాలంటే ముందుగా వైఫల్యాలను స్వీకరించే ధైర్యం ఉండాలని ప్రతి వైఫల్యం ఒక పాఠంతో కొత్త మార్గాన్ని తిరుపతి రామకృష్ణ ఆశ్రమ సెక్రెటరీ సుక్రితానంద స్వామీజీ పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని వెంకట్రామాపురం సమీపంలో ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో మొదటి సంవత్సరం బి ఫార్మసీ , బిఫార్మాడి విద్యార్థిని విద్యార్థులు ఓరియెంటేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సుక్రితానంద్ స్వామీజీ, రామచంద్రాపురం సబ్ ఇన్స్పెక్టర్ భక్తవత్సలం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఫార్మసీ రంగం ప్రపంచ వ్యాప్తంగా కీలక పాత్ర పోషిస్తుందని గుర్తు చేశారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆ దిశగా ప్రతి విద్యార్థి నిరంతరం కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, పరీక్షల నియంత్రణ అధికారి సతీష్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దేశాభివృద్ధికి ఆద్యుడు జవహర్ లాల్ నెహ్రూ

## పెద్దపులి నాగారం గ్రామంలో ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 14:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ...భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పరిపాలన దక్షత 78 సంవత్సరాలు గడిచినా నేటికీ మార్గదర్శకమేనని పవిత్ర రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రజాస్వామ్యం కోసం పరితపించిన ఆయన ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారనీ, నెహ్రూ భారత దేశ ఆధునిక రూపశిల్పిగా నిలిచారనీ లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి సందర్భంగా చిన్నారులతో కలిసి జయంతి వేడుకలు జరుపుకోవడం విశేషం ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నెహ్రూ భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి నాడు ఎంతో జాగ్రత్తతో వేసిన అడుగులే ఇప్పుడు దేశానికి బాటలుగా మారాయన్నారు. దూరదృష్టితో ఆర్థికంగా, సామాజికంగా ఆయన తీసుకొచ్చిన సంస్కరణలకు చెందిన ఫలితాలను ఇప్పుడు దేశ ప్రజలు అనుభవిస్తున్నారని ఆయన అన్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ తో పాటు టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# నెలలోపు హై లెవెల్ బ్రిడ్జిలు పూర్తి చెయ్యాలి

## రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కరపత్రంఆవిష్కరణ



**నేటి సాక్షి,గన్నేరువరం, బుర్ర అంజయ్య గౌడ్ :** గన్నేరువరం మండలంలో జంగపల్లి గ్రామంలో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రజలు, రైతులతో కలిసి కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈసంర్భంగా తొమ్మిది చోట్ల వరద వచ్చి రోడ్లు కొట్టుకపోవడం, రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగిందని, హై లెవెల్ బ్రిడ్జిలు కట్టాలని గత ప్రభుత్వము ఉన్నప్పుడు మరియు ఈ ప్రభుత్వానికి గుర్తు చేసుకుంటూ వస్తున్నామని ఈ మధ్యలో వర్షాలతో రోడ్లు తెగిపోవడం ప్రజలు ఇబ్బంది పడడం జరుగుతున్నాయని, గన్నేరువరం మండల ప్రజలు కరీంనగర్ జిల్లా కేంద్రానికి రెండే మార్గాలు ఉన్నాయని, పొత్తూరు, వెంకట్రావు పల్లి మీదుగా మరియు రాజీవ్ రహదారి గుండ్లపల్లి మీదుగా మాత్రమే పోవాలని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే నెలలోపు హైలేవేల్ బ్రిడ్జిలు పూర్తి చేయాలని జంగపల్లిలో గ్రామాల ప్రజలు రైతులతోటి కలిసి కరపత్ర ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు .కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు భామండ్ల రవీందర్, కార్యదర్శి మాసం ఆంజనేయులు గ్రామ ప్రజలు, రైతులు ప్రభాకర్ మల్లయ్య, వెంకటరెడ్డి ,ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారని తెలిపారు.